నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

ఆళ్లపల్లి, దుమ్ముగూడెం, మణుగూరు టౌన్, అశ్వారావుపేట రూరల్, కొత్తగూడెం క్రైమ్, ఇల్లందు రూరల్,,బూర్గంపాడు...

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి...






బుధవారం 19, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


- ప్రభుత్వం ఇచ్చిన దళితుల భూములకు అడ్డు..
- 50 సంవత్సరాల డొంక దారికి కంప తో అడ్డు
- పేదల పార్టీ కమ్యూనిస్టు నేతల అరాచకం

# దళితుల భూములకు కమ్యూనిస్టు గ్రహణం..?







**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** దళితులను బీసీలను ఎంతో ఆప్యాయతగా అక్కున చేర్చుకొని వారి జీవనాన్ని మార్చి జీవనోపాదులు కల్పించవలసిన కమ్యూనిస్టు పార్టీ నేతలు కొందరు బూర్జువ పార్టీలతో చేతులు కలిపి ప్రభుత్వం ఇచ్చిన సుమారు 100 ఎకరాల భూమికి దారి లేకుండా చేసిన ఘటన దమ్మాయిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడెం గ్రామం నుండి కేశవపురం పోయే డొంకదారిలో సుమారు మూడు నాలుగు వందల ఎకరాల భూమి సేద్యానికి నోచుకోకుండా బీడు భూములు తలపిస్తున్నాయి భక్త రామదాసు ప్రాజెక్టు నీళ్లు రాకముందు వీడి భూములుగా ఉన్న భూములు పాడిపంటలతో కలకల్లాడుతుంటే దమ్మాయిగూడెం గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నేతలతో విడ్డూరంగా ఉంది 100 ఎకరాలు వ్యవసాయ సాగుకు భూములు నోచుకోకుండా వీడు భూములుగా దర్శనమిస్తున్నాయి దమ్మైగూడ గ్రామంలో ఓ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు దళితుల భూములకు బిసి ఓసి భూములకు దారి లేకుండా కంపవేసి తన రాక్షస ఆనందం పొందుతున్నాడు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మారుమూల ప్రాంతాలకు రైతుల వ్యవసాయ భూములకు వెళ్లే డొంక రహదారుల పనులకు టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి వేల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఇలాంటి నాయకులు అడ్డుపడుతుంటే పనులు జరగట్లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు అడ్డుపడుతున్న రైతులను అధికారులు అడ్డుపడుతున్న రైతులకు నోటీసులు ఇచ్చి రహదారి ఏర్పరచాలని స్థానిక రైతులు ప్రజలు కోరుతున్నారు.

## ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్ లను వి ఎం బంజర్ పోలీసులు పట్టుకున్నారు. పెనుబల్లి మండలం కొండ్రుపాడు గ్రామంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై కే. వెంకటేష్ తన సిబ్బందితో దాడి చేసి మూడు ట్రాక్టర్లను భోజనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.




# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, తాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా,యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కోసం సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

2లో

# ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్



- టీచరుగా మారి విద్యార్థులకు పలు ప్రశ్నలు రాబట్టిన పిఓ
- విద్యార్థుల టాలెంట్ మెరుగుపడేలా విద్యను బోధించాలి
- ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

4లో

# ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహశీల్దార్ బి సంధ్యారాణి పరిశీలించారు. ముందుగా పోలింగ్ బూత్ లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ సదుపాయాన్ని పరిశీలించారు. అలాగే ఓటర్లకు మంచినీటి సౌకర్యం తలెత్తకుండా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 83వ పోలింగ్ బూత్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రం వద్ద, టెంట్, మంచినీటి సదుపాయం, హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ అక్బర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఆప్కారి శాఖ అధికారులు తనిఖీలు

## నిషేధిత సారాయి ఎవరు తయారుచేసిన కఠిన చర్యలు తప్పవు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆప్కారి శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం సాధారణ తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం ఆప్కారి శాఖ అధికారులు ఆప్కారి ఎస్సై మాలోత్ భాస్యా ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుంగారం, టేకుల బంజర, సుంకర బంజర, పోకలగూడెం, గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా చంద్రుగొండ మండలంలో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వం నిషేధించిన సారాయిని ఎవరైనా తయారుచేసిన విక్రయించిన అట్టి వారిపై బైండోవర్ కేసులతోపాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా మీ ప్రాంతాల్లో సారాయి విక్రయించిన తయారుచేసిన వెంటనే ఆప్కారి శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మనుషుల ప్రాణాలను బలిగొనే సారాయికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి హెడ్ కానిస్టేబుల్స్ ముత్తయ్య, ప్రకాష్ రావు, కానిస్టేబుల్స్ రామారావు, కిరణ్, పాల్గొన్నారు.

# సీఎం పిఎఫ్ లెక్కలు చెప్పాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

## షేక్ యాకుబ్ షావలి




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** 2023 జూన్ నుండి కన్వేయన్స్ డ్రైవర్ల పీఎఫ్ లెక్కలు తేల్చాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాకూబ్ షావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం సింగరేణి గని కార్మికుల భవిష్య నిధి కోఆర్డినేషన్ సమావేశానికి విచ్చేసిన సీఎం పిఎఫ్ ప్రతినిధి బృందం కమిషనర్ కనకమ్మకు టి యు సి ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకోబు షావలి తెలిపారు.ఈ సందర్భంగా షేక్ యాకోబు షావలి కమిషనర్కు వివరిస్తూ మాట్లాడారు.కాంట్రాక్టు కార్మికులకు 2022 నుండి లెక్కలు పెండింగ్ ఉన్నాయని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల కన్వెయన్స్ 2023 జూన్, జీతం నుండి సీఎం పిఎఫ్ పెన్షన్ కంట్రిభూషణ్ కట్ చేస్తున్నారని వారికి, పిఎఫ్ పర్మినెంట్ నెంబర్లు కూడా ఇవ్వక పోవడం పలు అనుమానాలకి తావిస్తుందన్నారు. కనీసం డబ్బులు కట్ చేసుకున్న వివి స్లిప్పు కూడా ఇవ్వడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పూసపల్లి మైన్ పర్మిషన్ వస్తుందో రాదో వీరి ఉద్యోగాలు ఉంటాయో ఉండవో డ్రైవర్లకు ఈరోజు కంటిమీద కునుకు లేకుండా ఉందని తెలియజేశారు. కాంట్రాక్టు కార్మికుల 2022 నుండి, లెక్కలు చూపడం లేదని వెంటనే వారి లెక్కలు చూపించే విధంగా చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు సిద్ధమవుతారని వారు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషనర్ కనకమ్మ స్పందిస్తూ మాట్లాడారు డ్రైవర్స్ లెక్కలు సింగరేణి అధికారులు తమకు పంపలేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల, సీఎం పీఎఫ్ లెక్కలు మార్చి ఎకనామిక్ కాగానే వారు లెక్కలు ఇల్లందు జిఎం ఆఫీస్ కి పంపిస్తామని తెలియ చేశారు. ఈ సమావేశంలో ఇల్లందు జిఎం వీసం కృష్ణ, పిఎఫ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, తాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో అక్కడ నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, తాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి.మహేందర్, నీటి పారుదల శాఖ ఈఈ రాంప్రసాద్, పౌర సరఫరాల శాఖల అధికారులు త్రినాధ్ బాబు, రుక్మిణి, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌తొ పేదలకు నష్టం

## ఈనెల 19న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్,ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 19న బుధవారం మండల కేంద్రంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష కమ్యూనిస్టు పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తొ పేద ప్రజలకు నష్టకలిగించే విదంగా ఉందని ఆరోపించారు. పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు కార్పొరేట్ దిగ్గజాలైన అదాని,అంబానీలకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు.మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలపై అధిక భారం వేస్తూ,పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు,కేంద్ర బడ్జెట్ కు నిరసనగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్, మాస్ లైన్ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, మండల కార్యదర్శి బానోత్ ధర్మ, సిపిఐ మండల నాయకులు యల్లంకి మధు, చాంద్ పాషా సిపిఎం మండల నాయకులు వల్లమల చందర్ రావు, ఈశ్వర్, అభిమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి రూ 23 వేలు ఆర్థిక సాయం

## ఇష్టంతో కష్టపడి చదివితె ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

## ప్రముఖ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్. అక్కినేని లోకేష్



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) :** పట్టణపరిధిలోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి చదువుకోవడం కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ క్రిటికల్ వైద్య నిపుణులు డాక్టర్ అక్కినేని లోకేష్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి రూ 23 వేలలు అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థిని చదువు కోసం ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను ఆయనఅభినందించారు.ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని కోరారు. ప్రశాంతత వాతావరణంలో ఎగ్జామ్స్ మంచిగా రాయాలని కోరారు. అలాగే ఆర్థిక సహాయం అందించిన ఎస్ఎల్‌బిటి పెయింట్స్ యజమానులు సెట్టి. వేణు రాజ్, వి.వి సూర్య తేజ , అబ్దుల్ ఊఫర్ లను, ట్రస్ట్ సభ్యులను అభినందించారు.అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసాచారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యులు రూ 8వేలు, ఎస్–ఎల్‌బిటి పెయింట్స్ రూ 10వేలు, శ్రీ సురక్ష హాస్పిటల్. డాక్టర్ అక్కినేని లోకేష్ డాక్టర్ సూరపనేనిశ్రీక్రాంతి లు రూ 5వేలు సహకారంతో పేద విద్యార్థినికి రూ 23 వేలు మొదటి సంవత్సరం చదువు కోసం అందజేశామని తెలిపారు. పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్స్‌కి, అలాగె ఎస్ఎల్‌బిటి పెయింట్స్, ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు.ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం కోసం నిరంతరం కృషి చేస్తే విజయం సొంతం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో డాక్టర్ అవ్వాలనే లక్ష్యంతో బాగా చదివి వైద్య విద్యలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు,సాయికుమార్, కోమటిరెడ్డి చైతన్య, జె.నాగరాజు, బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం 19, ఫిబ్రవరి 2025

# పరివర్తన యశోదా ఫౌండేషన్ సేవా సమితికి 25 కేజీల బియ్యం వితరణ



**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాచలం పట్టణములో ఉన్న విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితికి 25 కేజీల బియ్యంఅందించారు. అనంతరం ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి కృష్ణమూర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ మాట్లాడారు. స్వచ్ఛంద సేవా సంస్థ నడిపించాలి అంటే ఎన్నో కష్టాలు ఉంటాయని వాటన్నిటిని అధిగమించి ముందుకు సాగాలి అంటే దాతల సహాయం అవసరం ఉంటుందన్నారు. అనాధలకు వికలాంగులకు తన వంతు సహాయం చేయాలని తపనతో మంచి ఆలోచన సేవాగుణము కలిగి యశోదా ఫౌండేషన్ నిర్మాణం చేసిన అ ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మూరు వెంకటేశ్వర్లను అభినందించారు. అలాగే మా వంతు సహకారంగా అందించే ఈ చిరు సహాయం పేదల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. ప్రతి ఒక్కరూ సహకరిద్దాం-సేవ చేద్దాం-అండగా ఉందాం అని వారు పిలుపునిచ్చారు. కష్టాల్లో ఉన్న నిరుపేదలకు, వికలాంగులకు అనాధలకు సహాయ%శీ% చేస్తే దేవుడు మనకు మంచి చేస్తాడనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు. సమాజ సేవ అంత ఈజీ కాదని మంచి మనసు కలిగి ఉన్నవారే సమాజ సేవ చేయగలుగుతారని పరివర్తన యశోద ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, కె ఎస్ ఎల్ వి ప్రసాద్, డి కృష్ణమూర్తి, ఎం వి ఎస్ ఎస్ నారాయణ, నాళం సత్యనారాయణ. సిహెచ్ సుబ్బయ్య చౌదరి .ఎస్ రాజబాబు. టి శివ ప్రసాద్. ఐలయ్య. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, మాదిరెడ్డి రామ్మోహన రావు, చుక్కా రాంబాబు, బి రాజు, పరిటాల సుబ్బారావు,పంపన సత్యనారాయణ, పాల్గొన్నారు.

# బండారు తులసి 8వ వర్ధంతిసభ నిర్వహించిన సిపిఎం పట్టణ కమిటీ



**భద్రాచలం, సూర్య(మేజర్న్యూస్)-** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలు నిర్మించడమే అమరజీవి బండారు తులసికిచ్చే ఘన నివాళులు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మహిళా శాఖ కార్యదర్శి, ఐద్వా నాయకులు అమరజీవి బండారు తులసి 8వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టుల ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు. నేడు సమాజంలో పేదరికం,అసమానతలు, నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఈ సమస్యలపై మాట్లాడేది, పోట్లాడేది సిపిఎం మాత్రమేనన్నారు. దేశంలోని పాలకులు కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు అనుగుణంగా నూతన ఆర్థిక విధానాలను అమలు చేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్రలు వేసి తప్పుడు కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని ఈ నేపథ్యంలో దేశానికి కమ్యూనిస్టుల ఆవశ్యకత మరింత పెరిగిందని అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ తులసి పార్టీ మహిళా సంఘం కార్యకలాపాలతో పాటు బహుముఖ కార్యక్రమాలు వార్డు పరిధిలో నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. సిపిఎం అఖిలభారత మహాసభలు ఏప్రిల్ నెలలో జరగనున్నాయని, ఈ మహాసభల్లో రానున్న కాలంలో పార్టీ తీసుకోవాల్సిన రాజకీయ నిర్మాణ ఎత్తుగడలపై పార్టీ కార్యకర్తలు తగు సూచనలు చేయాలన్నారు. ఇంకా పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, జి ఎస్ శంకర్రావు, ఎంబి నర్సారెడ్డి, ఐద్వా జిల్లా నాయకులు ఎన్ .లీలావతి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, పట్టణ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, జీవనజ్యోతి కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్, భూపేందర్, ఐద్వా నాయకులు పూర్ణ, ఏజే గౌతమి, నాగలక్ష్మి , రాధా, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ ద్వారా చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)-** సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి క్రమశిక్షణతో పరిశ్రమలు నడుపుకుంటే సంబంధిత యూనిట్లు లాభాల బాటలో నడవడమే కాక మీరు ఉపాధి పొంది పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వై టి సి లో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ సంస్థలో వివిధ శాఖలతో పాటు నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకుల సౌలభ్యం కొరకు ఎం ఎస్ ఎం ఈ పథకము ద్వారా వివిధ రకాల చిన్న తరహా పరిశ్రమలు సబ్సిడీ ద్వారా నెలకొల్పి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. యూనిట్ సభ్యులు అందరూ కలిసి కష్టపడి పనిచేసి చిన్న తరహా పరిశ్రమను బాధ్యతగా నడిపించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవాలని, ముడి సరుకులు అధిక ధరలకు కొనకుండా సీజనల్ ప్రకారము కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలన్నారు. మూడి సరుకులు కొనుగోలు చేసిన దగ్గర నుండి తయారుచేసిన వస్తువులు అమ్ముకునే వరకు ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేసుకోవాలన్నారు. త్వరలో ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభిస్తున్నామని, చిన్న తరహా పరిశ్రమల ద్వారా వివిధ రకాల వస్తువులు తయారు చేసుకొని అమ్మకాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని అలాగే ఈ పరిశ్రమల ద్వారా తయారు చేసే ప్రతి వస్తువు ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా ప్రణాళికల రూపొందిస్తున్నామని, తయారు చేసే వస్తువు మంచి డిజైన్ గా తయారు చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ వారు అందించే శిక్షణను సభ్యులు శ్రద్ధ పెట్టి విని అర్థం కాకపోతే మరలా అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేసుకోని మీ పరిశ్రమలను లాభాల బాటలో నడుచుకునే విధంగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈఓటిడి సంస్థ డైరెక్టర్ ఉదయ్ కుమార్, శిక్షకుడు విజయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ ఎం ఎస్ ఎం ఈ,యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ హైస్కూల్లో ఎస్ఎస్సి అంతర్గత మార్కుల పరిశీలన చేసిన ఎంఈఓ టివి ఆర్ఎన్ స్వామి





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పట్టణంలోని భారత్ హై స్కూల్లో ఎస్ఎస్సి అంతర్గత మార్కుల పత్రాలను ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి టివిఆర్ఎన్ స్వామి తనిఖీ చేశారు. పత్రాల పరిశీలన అనంతరం సంతృప్తి చెందిన మండల విద్యాశాఖ అధికారి టివిఎన్ స్వామి మాట్లాడుతూ ఇల్లందు మండలంలోని 7 సెంటర్లలో ఒక వెయ్యి 19 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ సంవత్సరం ఎస్ఎస్సి పరీక్ష రాస్తున్నారని వారికి సంబంధించిన ఎస్ఎస్సి అంతర్గత మార్కుల పరిశీలన రెండు టీములతో మంగళవారం మూడో రోజుతో పూర్తయిందని ఆయన తెలిపారు. ఈ మార్కుల ను ఈనెల 21న సైట్ ప్రారంభమవుతుందని వీటిని ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని పిజి కల్ పత్రాలను ఆన్లైన్ పత్రాలను పరిశీలన చేయాల్సి ఉంటుందని మరొకసారి ఆయా స్కూల్లో పరిశీలన కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ హై స్కూల్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బండారి మోహన్రావు, పాఠశాల ఇన్చార్జి బండారి సౌజన్య, అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిర్చి రైతుల ధర్నాకు సంఘీభావం తెలిపిన పామాయిల్ రైతు సంఘం



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం మిర్చి మార్కెట్ లో తలపెట్టిన మిర్చి రైతుల మహాధర్నా కు తెలంగాణ ఆయిల్ ఫాం రైతు సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పామాయిల్ సాగుదారుల సంఘం రాష్ట్ర నాయకులు తుంబూరు మహేశ్వరెడ్డి మాట్లాడుతూ సమైక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధన సాధ్యం అవుతుందని పిలుపునిచ్చారు. ఒక్క మిర్చి వేసిన రైతులే కాక అన్ని రకాల పంటలు సాగుచేస్తున్న రైతులు సంఘటితం కావలసిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఎండుమిర్చి క్వింటాకు రూ. 13 వేలు ఉందని దానిని రూ. 25 వేలు పెంపుదల చేయాలని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్ళు చేయాలని, మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలని రైతుసంఘ రాష్ట్ర నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య డిమాండ్ చేసారు. రైతుల ఐక్యతే పాలకుల విధానాలు మార్పుకు నాంది పలుకుతుందని గతంలో అనేక పోరాటాల ఫలితాలను ఆయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతు రాంబాబు, సుదర్శన్, నున్న నాగేశ్వరావు, దొడ్డా లక్ష్మినారాయణ,బండి చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేటకు చేరిన శివాజీ సేన వాహన యాత్ర

## ఘన స్వాగతం పలికిన స్థానికులు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మహారాష్ట్ర నుండి విశాఖపట్నంకు చత్రపతి శివాజీ వారసులు, శివాజీ సేన చేపట్టిన ద్విచక్ర వాహన యాత్ర మంగళవారం అశ్వారావుపేటకు చేరుకుంది. కాగా వారికి అశ్వారావుపేట హిందూ సంఘం ఘన స్వాగతం పలికి భారీ శివాజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వందకు పైగా ద్విచక్ర వాహనాలతో అశ్వారావుపేట పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శోభాయాత్రలో గ్రామస్థులు కాషాయ కండువాలు ధరించి శివాజి మహరాజ్ కు జేజేలు కొడుతూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజి మహరాజ్ చరిత్ర, హిందూ సామ్రాజ్యం ఏర్పాటుకు ఆయన చేసిన యుద్ధాలు, వీరోచిత పోరాటలను కొనియాడారారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట బీజేపీ మండల అధ్యక్షులు బండారు చంద్రశేఖర్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు చవ్వా రమేష్, గొట్టాపు అప్పారావు, జల్లిపల్లి ఆరవింద్, యశోద కళ్యాణ్, శ్రవణ్, కాకి రాము, తాళం మణికంఠ, చైతన్య, అక్షయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ట్రైబల్ మ్యూజియం పనులను పర్యవేక్షించిన ఐటిడిఏ ప్రాజెక్టు





**భద్రాచలం ఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్)-** ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియం పనులు చివరి దశకు చేరుకున్నాయని మార్చి నెలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియం చుట్టూ డిజైన్ గా తయారుచేసిన చెట్లను ఖాళీగా ఉన్న ప్రదేశాలలో అమర్చాలని, మ్యూజియం ద్వారం నుండి మ్యూజియం వరకు వెదురుతో తయారుచేసిన దడికి లైట్ కలర్కు సంబంధించిన రంగులు అందంగా వేయించాలని, బాక్స్ క్రికెట్ కు సంబంధించిన పనులు ఈనెల 25 వరకు గ్రౌండ్ వర్క్ పూర్తి కావాలని, పది రోజులలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాలన్నారు. అలాగే మ్యూజియం సందర్శించడానికి వచ్చే సందర్శకుల కొరకు వివిధ రకాల తినుబండారాలకు సంబంధించిన స్టాల్స్ కొరకు ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని వర్షాకాలంలో కూడా ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో గ్రావెలింగ్ చేయాలని డిఈకి ఆదేశించారు. ఇంకా ఏమైనా మిగిలిపోయిన పనులు ఉంటే త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని మ్యూజియం నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏటీడీఓ అశోక్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డిఈ హరీష్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కాసాని ఐలయ్య సంతాప సభ

### ఐలయ్య చిత్రపటానికి వామపక్ష నాయకుల నివాళి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు దివంగత సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ అధ్యక్షతన ఐలయ్య సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ కాసాని ఐలయ్య ఉమ్మడి జిల్లా వివిధ ప్రాంతాల్లో సుదీర్ఘ కాలం పాటు ప్రజా ఉద్యమాలు నిర్వహించారని, అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో చౌప్పాకట్ల ఉద్యమం, కూలిరెట్ల, ఇండ్ల స్థలాల కొరకు పోరాటాలు నిర్వహించి వారికి న్యాయం జరిగేలా ఉద్యమం నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చందద్రావు, భానోత్ ఈశ్వర్, సిపిఐ మండల నాయకులు యల్లంకి మధు, చాంద్ పాషా, గార్లపాటి వీరభద్రం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఎదులాపురం గోపాలరావు, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి బోడ అభిమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్లను పంపిణీ చేసిన కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్

### మార్చిలో జరగబోవు ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి





**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో బాగా చదివి మంచి జిపిఎ సాధించాలని కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్, ఉపాధ్యాయులు, బాలాజీ, బానోత్ హరి ఫిజికల్ డైరెక్టర్, గుగులోత్ హరిసింగ్,నునవత్ బిక్ష , సాగర్ , మహమ్మద్ లాల్, నాగభూషణం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలి

### బంధం నాగయ్య, ఎండి నజీర్ అహ్మద్.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** కాంట్రాక్టు కార్మికుల సీఎం పిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలని కోరుతూ మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో గుర్తింపు యూనియన్ ప్రతినిధి బృందం సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ కనకమ్మకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఇల్లందు వైసిఓఏ క్లబ్లో జరిగిన బొగ్గు గనుల భవిష్య నిధి సమావేశం సందర్భంగా ఏఐటియుసి గుర్తింపు సంఘం ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య లు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసు బుక్కులను ఇవ్వాలని,సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని,సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేసారు. సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎం పిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎం పీఎఫ్ సంస్థ వారు, సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని, గత రెండు సంవత్సరాల నుండి సీఎం పిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లేదని వారు ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ డబ్బులను ఖాతా బుక్కులలో అప్డేట్ చేసి వివరాలు తెలపాలని కోరారు.కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ లో పర్మినెంట్ కార్మికుల మాదిరిగా లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు. దిగిపోయిన కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ జాప్యం కాకుండా వచ్చేటట్లుగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, షెక్ వలి, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్









### టీచరుగా మారి విద్యార్థులకు పలు ప్రశ్నలు రాబట్టిన పిఓ

### విద్యార్థుల టాలెంట్ మెరుగుపడేలా విద్యను బోధించాలి

### ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని తిప్పనపల్లి తండాలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన ప్రాథమిక పాఠశాలను, చంద్రుగొండ లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తిప్పనపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ, చొరవ, తీసుకొని విద్యాబోధన చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. అక్కడినుండి చంద్రుగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చేరుకొని పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పాఠశాల స్లాబ్ పూర్తిగా పాడై పెచ్చులు ఊడి పడుతున్న దృశ్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వెంటనే అధికారులకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించేందుకు నివేదిక తయారు చేయాలని ఆదేశించారు అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి ఉపాధ్యాయుడిగా మారి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఇటీవల ఆయన స్వయంగా తయారు చేసిన ఉద్దీపకం పుస్తకాన్ని విద్యార్థులకు ఇచ్చి రాయించాలన్నారు. ఒకటి నుండి 5వ తరగతి లోపు విద్యార్థులకు ఇంగ్లీషు తెలుగులో రాయడం చదవటంతో పాటు గణితం పై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థినిల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరిపడా బాత్రూములు లేవని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ హెచ్ఎం ఎం బద్రు, ఐటీడీఓ చంద్రమోహన్, ఉపాధ్యాయులు వీరన్న, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లలకు ఇలాగే వంట వండి పెడతారా







### మధ్యాహ్న భోజన కార్మికులు తీరు పట్ల తహశీల్దార్ ఆగ్రహం

### పాఠశాల అపరిశుభ్రంగా ఉండటం పట్ల గరంగరం

**చంద్రుగొండ సూర్య (మేజర్‌న్యూస్)–** ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి అందించే మధ్యాహ్న భోజనం పథకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మధ్యాహ్న భోజనం కార్మికులదే. అలాగే విద్యార్థులకు అందించే భోజనంలో ఏదైనా సమస్య తలెత్తితే అది పూర్తి బాధ్యత వారిదేనని ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ కనీసం వారిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యంగా ఉందని తల్లిదండ్రులతో పాటు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం చంద్రుగొండ తహశీల్దార్ బి సంధ్యారాణి చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త చెదారం, పిచ్చి మొక్కలు, పాఠశాల మొత్తం అపరిశుభ్రంగా ఉండటం పట్ల స్లీపర్ల తీరు పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి మధ్యాహ్న భోజన శాలను, వంటగదిని పరిశీలించారు. అదే సమయంలో అపరిశుభ్రంగా ఉన్న నేలపై ఆకుకూరలు కోస్తుండటంతో అమె ఒక్కసారిగా మధ్యాహ్న భోజన కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో అయితే ఇట్లే వంటలు చేస్తారా కనీసం శుభ్రపరచుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలైతే ఒకలా బయటి పిల్లలైతే ఒకలా ఉంటారా.. ఇదెక్కడి పద్ధతి అని వారిని మందలించారు.. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని విద్యార్థులకు మంచిగా భోజనం వండి వడ్డించాల న్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ అక్బర్ బాబా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజీద్, పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ,శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని,పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను,తర్వాత తన లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్‌నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు.అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్‌లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏఎస్‌డబ్ల్యూఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా వాసవి క్లబ్

**– అంత్యక్రియలకు 20వేలు అందజేత.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నిరుపేద ఆర్యవైశ్యులకు వాసవి క్లబ్ అండగా ఉంటుందని,వాసవి క్లబ్ ఖమ్మం జిల్లా 106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వ రరావు అన్నారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిటాల వరలక్ష్మి మంగళ`వారం అకాల మృతి చెందడంతో, దహన ఖర్చుల నిమిత్తం వాసవి క్లబ్ బుగ్గపాడు కపుల్స్ అధ్యక్షుడు కొనగల సతీష్ ఆధ్వర్యంలో వరలక్ష్మి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవిక్లబ్ బుగ్గపాడు కపుల్స్ సేవలను ప్రశంసించారు. రీజియన్ సెక్రటరీ దూపకుంట్ల వీర రాఘవులు ఇచ్చిన సమాచారంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ సహకా రముతో తక్షణమే ఈ నగదును మంజూరు అయ్యేవిధంగా కృషి చేశావ న్నారు. బుగ్గపాడు క్లబ్ పరిధిలోని 14 గ్రామాల్లో నివాసముంటున్న ఆర్యవైశ్యులు ఎవరైనా చనిపోతే టీ, అల్పాహారం, భోజనాలు ఏర్పాటుచేసి దహన సంస్కారాలు అయ్యేవరకు పర్యవేక్షించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఆఫీసర్ గంగిశెట్టి గంగాధర జగదీష్,వైస్ గవర్నర్ మా శెట్టి వరప్రసాద్, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్పూరపు మురళి, మాడ సాయిరాం, వేములలక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.

## గుడికి సామాగ్రి వితరణ



**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**
మండలంలోని ఆళ్లపాడు గ్రామంలోని సీతారామ చంద్ర ఆలయమునకు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పారా శ్రీనివాసరావు రూ.10 వేలు, కర్నాటి అనిల్ రూ. 2500, పారా సంగయ్య రూ.1,200, తోటకూర వెంకటేశ్వరరావు రూ. 500 ల విలువచేసే ఆమ్ప్లి ప్లేయర్, మైక్ సెట్ లను వితరణగా దాతలు అందించారు. గుడి అభివృద్ధికి సహకరించిన దాతలకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మరీదు బరకయ్య, కందుల పాపారావు, బుంగ రాములు, షేక్ నాగులు మీరా, మందా రామారావు గుడిద వెంకటేశ్వర్లు, మరీదు రాంబాబు, మల్లాది లింగయ్య, సురభి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ఎం ఈ ఓ నివేధిత



**కల్లూరు, ఫిబ్రవరి18(సూర్య న్యూస్):**
అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం గార్లపాటి పాపచలం, బొల్లేపల్లి సత్యనా రాయణ రాజు ట్రస్టు నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బొల్లెపల్లి మధుసూదన్ రాజు ఆధ్వర్యంలో వేమన శతక పద్య గళార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్లూరు ఎన్ ఎస్ సి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలిశారు. విజేతలుగా మెరుగు హర్షిని,మెరుగు గౌతమి, పిట్టల వైష్ణవి,లింగాల భాగ్యలక్ష్మి ,లింగాల శ్రీ లక్ష్మీ, ఉమా, రేణుక, చదల శైలజ, మెరుగు అవంతిక. విజేతలని కల్లూరు మండలం విద్యా శాఖ అధికారి పి నివేదిత మంగళవారం సన్మానించి బహుమతులు అందజేసి ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ పి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, ఎం .వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాస్ ,పి ఈ .టి .వీర రాఘవయ్య తరితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లవాడికి వేరే స్కూలు చూచుకొండి

**-కారేపల్లిలోని ప్రయివేటు స్కూల్ నిర్వాహకం..**
**-నర్సరీ నుండి 9వ తరగతి వరకు చదివిన విద్యార్థి.. బయటకు వెళ్ళు..**
**-నిర్మల స్కూల్ ప్రిన్సిపాల్.. విలేకరిపై కస్సు బుస్సు..**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 18)మండల కేంద్రంలోని నిర్మల హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవర్తన బాగోలేదని పేరెంట్స్ కంప్లైంట్,ఒక విలేకరిని తీసుకొని హై స్కూల్ కి వెళ్తే ఆ పేరెంట్స్ తోని ప్రిన్సిపాల్ తో మాట్లాడుతుండగా వీడియో తీస్తుంటే మీకు పర్మిషన్ ఉందా?మీరు పర్మిషన్ లేకుండా ఎలా వచ్చారు?లోపలికి వచ్చే అర్హత లేదు.ప్రిన్సిపాల్ దురుసుగా ప్రవర్తించిందని, ఒక జర్నలిస్టును కూడా అలా మాట్లాడటం మంచి పద్ధతి కాదని ఆ స్టూడెంట్ తల్లిదండ్రులు వారిని వారిచ్చిన తన ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడటం జరిగిందని పేరెంట్స్ అన్నారు.నర్సరి నుండి 9వ తరగతి వరకు చదువు చెప్పిన పాఠశాలకు 10 తరగతిలో విద్యార్థులు పనికిరారట.మీ పిల్లల రెస్పాన్స్ సరిగా లేదు.స్కూల్ పెద్దల పట్ల సరైన వినయం చూపటం లేదు, కాబట్టి మీ పిల్లలను వేరే పాఠశాలకు మార్చుకోండి అంటూ పిల్లల తల్లిదండ్రులనుద్దేశించి ప్రయివేటు పాఠశాల ప్రతినిధి పిల్లల డ్కెరీలలో రాసి పిల్లలను,వారి తల్లిదండ్రులను మానసిక ఆవేదనకు గురిచేస్తున్న ఘటన వెలుగులకి వచ్చింది.క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు చిరునామా అంటూ ప్రచారం చేసుకుంటున్న కారేపల్లిలోని నిర్మల్ స్కూల్‌లో నలమాద వెంకట్‌రాహుల్ నర్సరీ నుండి చదువుతున్నాడు.ప్రస్తుతం 9వ తరగతి చదువుతుండగా రాహుల్ డ్కెరీలో మంగళవారం పాఠశాల ప్రతినిధి మీ బాబుకు పాఠశాల పట్ల గౌరవం లేదని వచ్చే ఏడాది పదోతరగతికి వేరే పాఠశాల చూచుకోవాలంటూ రాసింది.దీనిపై ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ పిల్లవాడు తరగతిలో మంచి మార్కులు వస్తున్నాయని,అయినా నిర్మల స్కూల్ ప్రిన్సిపాల్ పాఠశాల సీనియర్ సిస్టర్ రాహుల్‌ను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. నర్సరీ నుండి విద్యాబుద్ధులు చెప్పిన ఆదే పాఠశాలకు పదోతరగతిలో తమ పిల్లవాడులో లోపాలు ఉన్నాయంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.తమ పిల్లవాడిని,తమను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న స్కూల్ యాజమాన్యంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు విద్యార్థి తల్లి తండ్రి రమేష్ తెలిపారు.

## స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల మీద అవగాహన సదస్సు

**–జే వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..**






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
నో అబౌట్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ అనే అంశము పైన మంగళవారం స్థానిక జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో టీ ఎస్ కే సీ సెల్ కన్వీనర్ కె పద్మారాణి ఆధ్వర్యంలో ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేంసూర్ కు చెందిన పోస్టు మాస్టర్ టి. సురేష్ పాల్గొని విద్యార్థులకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించే పరీక్షల మీద అవగాహన కల్పిస్తూ తన అనుభవంతో పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు.ఈ కార్యక్ర మనికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. గోపీ అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదివితే మంచి విజయాలు సాధించ వచ్చని వారి భవిష్యత్ బంగారు మయం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎస్ కే సీ కన్వీనర్ పద్మారాణి మాట్లాడుతూ విద్యార్థులను విజయతీ రాలకు చేర్చడానికి టీ ఎస్ కే సీ కన్వీనర్ అన్ని విధాలుగా సహకారం అంది స్తుందని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు మాట్లాడుతూ తమ భవిష్యత్ కార్యాచరణకు ఇటువంటి వర్క్ షాప్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పీర్ సాహెబ్, వై. మహేష్, . ఎం. మాధవి, బి వెంకటేశ్వరరావు , కె. కోటేశ్వరరావు లాంటి వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రతీ నిర్ణయం బూమ రాంగ్ అవుతుంది

**-చిత్తశుద్ధి ఉంటే సైంటిఫిక్ గా కుల గణన చేయాలి**
**-కాంగ్రెస్ పార్టీ ఒక బీసీని కూడా ముఖ్యమంత్రిని ఎందుకు చేయలేదు,-రాష్ట్రంలో ఐదు డిఏలు పెండింగ్ లో వున్నాయి**
**-టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రజలను దగా చేశాయి**
**-టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం ఖాయం**
**-విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బుమారాంగ్ అవుతుందని, బిజెపితోనే సామాజిక న్యాయం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం శ్రీ శ్రీ హోటల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీచర్లంతా బిజెపి వైపు ఉన్నారని 31 7 జిఓ ద్వారా టీచర్ల బతుకులు కేసీఆర్ మట్టి కొట్టారని, రేవంత్ రెడ్డి కూడా ఉపాధ్యాయులను మోసం చేశారని దుయ్యబట్టారు. ఇప్పటికీ ఐదు డియలు పెండింగ్లో ఉన్నాయని పిఆర్సి అమలు కాలేదని సిపిఎస్ పెన్షన్ వద్దు అనుకుంటే రాష్ట్రాలు ఆప్షన్ తీసుకోవచ్చని కేంద్రం చెబితే కేసిఆర్ తీసివేయలేదని, నేటి వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనపై పాలసి ప్రకటించలేదని విమర్శించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 15 నెలలుగా అందరిని దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందని టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ప్రజలను దగా చేశాయని అన్నారు. నిరుద్యోగ సమస్య పోవాలంటే దేశం సుభిక్షంగా ఉండాలంటే బిజెపితోనే సాధ్యమని, 2014 కంటే ముందు జాతీయ రహదారులు ఏర్పాట్లు రైల్వే పరిస్థితి ప్రస్తుత పరిస్థితి ఏ విధంగా ఉందో విజ్ఞు లు ఆలోచించాలని కోరా రు. కుల గణన రాష్ట్రాల పరంగా జరగాలని ఒక్కో కులానికి ఒక్కో రాష్ట్రంలో రిజర్వేషన్ వేర్వేరుగా ఉందని నిజాయితీ చిత్తశుద్ధి ఉంటే సైంటిఫిక్ గా కులగణన చేయాలని సవాల్ విసిరారు. 1956 నుండి ఇప్పటివరకు రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా పాలించిన కాంగ్రెస్ ఇంతవరకు బీసీలను ఎందుకు ముఖ్యమంత్రినీ చేయలేదని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు కేంద్రం సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రాజెక్టు రిపోర్ట్ తయారుచేసి పంపాలి కదా అని ప్రశ్నించారు. రామగుండం ఎరువుల కర్మగారం ఎన్నో ఏళ్ల కళను బిజెపి సాకారం చేసిందని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెట్టారని, అసెంబ్లీ 12 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా పాలసీతో కేంద్రం ముందుకు పోతుందని రక్షణ రంగంలో పురోభివృద్ధి సాధించిందని అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ మీడియా సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, సుభాష్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, చాడ శ్రీనివాస్ ,అల్లిక అంజయ్య, కార్పొరేటరు దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, పీఆర్టీయూ లీడర్ చెన్నకేశవ రెడ్డి, డాక్టర్ పాపారావు, పుల్లారావు యాదవ్ మంద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్‌కు అనుగుణంగా నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలి.....




**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**-ప్రతి బుధవారం పాఠశాల, హాస్టల్ లలో భోజనం నాణ్యత తనిఖీ, కిచెన్ గార్డెన్, వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటును ప్రశంసించిన సీ.ఎస్.**

**-ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**

**-వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు, -త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లో భోజన నాణ్యత తనిఖీ, పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, వాటర్ ఫిల్టర్ ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రశంసించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సి.ఎస్. తెలిపారు. డియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా దెబ్బతిన్న పనులను సైతం పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాకు త్రాగునీటి ఇబ్బందులు లేవని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. 50 పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి కూరగాయలను పెంచుతున్నామని, ప్రతి తరగతి విద్యార్థులకు కొన్ని మొక్కల పెంపకం బాధ్యత అప్పగించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డిపో సిబ్బందికి నైపుణ్య శిక్షణ తరగతులు

**- సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాదతో ప్రవర్తిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి .**

**-డిపో మేనేజర్ యు. రాజలక్ష్మి.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ సంస్థ అభివృద్ధికి సిబ్బంది పాటుపడాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి సిబ్బందిని కోరారు. మంగళవారం సత్తుపల్లి డిపోలో సిబ్బందికి నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభించారు. సిబ్బందిలో నైపుణ్యం పెంపొందిస్తూ సొంతదారుని భావన కల్పించి సంస్థ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా శిక్షణ తరగతులు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతాయుతంగా ఐక్యతతో పనిచేస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు డ్రైవర్లు కండక్టర్లు వివిధ విభాగాల సిబ్బందికి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను ఏ విధంగా సాధించాలి అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వివిధ లఘు చిత్రాల ద్వారా సిబ్బందికి వివరించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం, నైపుణ్యంతో వృత్తిలో రాణించడం, సమిష్టి గా ఎలాంటి సమస్య అయినా ఎదుర్కొనే విధంగా సిబ్బంది నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. సిబ్బందికి సొంతదారుని భావన కలిగే విధంగా ఉదాహరణలతో కూడిన ఆటలను ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం తనిఖీ

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని రూట్ ఆఫీసర్, మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా లేబర్ డిప్యూటీ కమిషనర్ కడారు విజయభాస్కర్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సూచించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బోనకల్ తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.



## సత్తుపల్లి మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఇటీవల ప్రకటించిన జీఈఈ మెయిన్స్-2025 ఫలితాలలో సత్తుపల్లి తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించినరు వారిలో టి.మోక్షిత్ తేజ 73 పర్సంటైల్ , బి. లక్ష్మణ్ 42 పర్సంటైల్ లను కలరు . ఇంతటి గొప్ప పేరు తెచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటరామయ్య అభినందించి భవిష్యతులో మరింత అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మా విద్యార్థులను తిర్చిద్దితుత్తమని ప్రతి సంవత్సరం రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీ పరీక్షలో మా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పలుగొన్నారు.

# మిర్చిబోర్డు ఏర్పాటు చేయాలి



**-నాఫెడ్ ద్వారా క్వింటా రూ.25 వేలు చొప్పున మిర్చి కొనుగోలు చేయాలి**

**-బాగం హేమంతరావు,-ధర తగ్గింపుకు పాలకులదే బాధ్యత**

**-రైతు సంఘం, సి.పి.ఐ ఆధ్వర్యంలో మిర్చిమార్కెట్లో ఆందోళన**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పడిపోతున్న మిర్చిధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణం మిర్చిబోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారురర. గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ ఏడాది సగానికి పడిపోయాని, పెట్టుబడులు గత ఏడాదికంటే రెంటింఎయ్యాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, భారత కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కె ట్లో ఆందోళన నిర్వహించారు. మిర్చికొనుగోళ్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. మిర్చిమార్కెట్ను ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు పోలీసులకుమధ్య స్వల్పతోపులాట జరిగింది. పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావడంతో విధిలేక పోలీసులు మార్కెట్లోకి అనుమతించారు. రైతు సంఘం, సి.పి.ఐ నాయకులు రైతులతో మాటా ్లడారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ యరగర్ల హన్మం తరావు ఆందోళన కారుల దగ్గరకు వచ్చి అధికారులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ధర పెంపుకు సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చిబోర్డు ఏర్పాటుతోనే మిర్చి ధరలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతస్తుతం రోజురోజుకు మిర్చిధర పడిపోతుందని నాఫెడ్ను రంగంలోకి దించి మిర్చిని క్వింటా ఒక్కింటికి రూ.25 చొప్పున కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి ధర తగ్గింపుకు సంబంధించి పాలకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరను నిర్ణయించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళనలు జరుతున్నప్పటికీ పాలకులు స్పందించడం లేదన్నారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తున్న దని, రైతుల సంక్షేమాన్ని పూర్తిగా మరచిపోయిందని హేమం తరావు ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పోరేట్లకు అప్పగించాలని కేంద్రం కుట్ర చేస్తుందన్నారు. నూటికి 60శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరకపోతుంటే పట్టించ ుకోక పోవడం బాధాకరమన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ధరలను స్థిరీక రించి సాగుకు గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మిర్చి ధర తగ్గింపు విషయంలో వ్యాపారులు, అధికారులు సిండికేట్గా మారుతున్నారని ఆయన తెలిపారు. మిర్చిధర తగ్గింపు పైచర్యలు తీసుకొని పక్షం మార్కెట్లో వ్యాపార లావాదేవీలను స్తంబింప చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మిడికంటి చిన్న వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, జాగర్లమూడి రంజిత్, ఏపూరి రవీంద్రబాబు, మందడపు రాణి రైతు సంఘాల నాయకులు పుచ్చకాయల సుధాకర్, బానోత్ రామ్కోటి, నూనెశశిధర్, బాగం ప్రసాద్, కూచిపుడి రవి, తుల్లూరి ప్రసాద్, ఇటికాల రామకృష్ణ, యడ్లపల్లి శంకరయ్య, పొద్దుటూరి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులు పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -మట్టి పరీక్షలను సామర్థ్యం మేరకు నిర్వహించాలి**

**-మార్కెట్ నుంచి నేరుగా రైతుల వద్ద నుంచి డ్రాగన్ ఫ్రూట్ కొనుగోలు చేసేలా కార్యాచరణ**

**-రైతులకు సోలార్ ప్యానల్ పంపు సెట్ల ఏర్పాటుకు చర్యలు**

**-ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి, -ఉపాధి హామీ ద్వారా రైతుల పొలాల్లో నీటి గుంటలు ఏర్పాటు**

**-సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**









**సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-**

ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు.ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# ఈ నెల 22, 23వ తేదీల్లో కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్

## - పోటీలను ఘనంగా నిర్వహించాలి, -జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవితా నాయుడు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 22, 23 వ తేదీల్లో కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలను నిర్వహించనున్నట్లు జిఎం (పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవితా నాయుడు పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిఐఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్లట్ల 320 సభ్యులు 38 విభాగాల ( మహిళా, పురుషుల) పోటీలలో పాల్గొంటారన్నారు. అదే విధంగా ఈ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు గ్రౌండ్, ఎలెక్ట్రికల్, ఇతర సంబంధిత పనులను కార్పొరేట్ ఏరియా ఈ,ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులు చేస్తున్నారని తెలిపారు. ఈ పోటీలకి రిఫరీలుగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ కి చెందిన 26 మంది సభ్యులని నియమించామని, అదే విధముగా 22న జరిగే ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిధి సంస్థ డైరెక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారా యణ రావు, 23 న జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిధి గా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ పాల్గొంటారని తెలిపారు. విజేతలకు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ చేతు లమీదుగా ట్రోఫీల ప్రధానం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్య క్రమములో డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డిజిఎ ం(పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి.పోస్నెట్ పాల్గొన్నారు.

# ముద్రగడ వంశీని సన్మానించిన టిడిపి రాష్ట్ర కమిటీ

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలోని ఇల్లందు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధికంగా పార్టీ సభ్యత్వాన్ని చేసినందుకుగాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ, ఇల్లందు నియోజకవర్గ అడక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీని ఘనంగా సన్మానించారు. మంగళవారం నిర్వహించిన టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో హైదరాబాదు పార్టీ కార్యాలయంలో ముద్రగడ వంశీకి మెమొంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కనీ నరసింహులు అరవింద్ కుమార్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, మహబూబాబాద్ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు ముద్రగడ వంశీని అభినందిస్తూ మాట్లాడారు. పార్టీ నిర్మాణంలోను బలోపేతంలోనూ చురుకైన పాత్ర నిర్వహించాలి అని వారు అన్నారు.గ్రామస్తాయి నుండి పార్టీ కమిటీ ,మండలం, పార్లమెంట్ కమిటీ ఏర్పాటు అనంతరం రాష్ట్ర కమిటీనీ ప్రకటిస్తాం అని అన్నారు.



టిడిపి క్యాడర్ను పెంచే విషయంలోనూ పార్టీ బలోపేతంలోనూ వంశీ పై పూర్తి నమ్మకం ఉందనీ ఓ పద్ధతి ప్రకారం కార్యాచరణ రూపొందించు కోవాలని అన్నారు. అనంతరంముద్రగడ వంశీ మాట్లాడుతూ మెమొంటో ఇచ్చే సన్మానించిన పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం ఇదే పట్టుదలతో ముందుకు సాగుతానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,టిడిపి సీనియర్ నాయకులు కారు నరసన్న, అయ్యోరి నాగరాజు, కడారి నటరాజ్, హైమద్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం















**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
ఖమ్మం పట్టణంలోని మామిల్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో "ఫ్యామిలీ ఫెస్ట్ "కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు వారి పిల్లల చేత శాలువాలతో ఘనంగా సన్మానించి చిరు బహుమతిని అందుకు న్నారు. అనంతరం వారు పాద పూజ చేసి తల్లిదండ్రుల యొక్క దీవెన లను తీసుకున్నారు డైరెక్టర్ శ్రీవిద్య గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య సంబంధాలను నెలకొల్పడం లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ముందుంటుందని అన్నారు .తల్లిదం డ్రుల గొప్పతనం గురించి వారి పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో వారు పడుతున్న కష్టాలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ,ఎజిఎమ్ చేతన్ , ప్రిన్సిపల్ నీరజ, అకాడమిక కోఆర్డినేటర్ కృష్ణారావు,డీన్ సైదు బాబు, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలమేళ ప్రారంభించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** విద్యార్థిని, విద్యార్థులు అభ్యసించిన అంశాలను ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసిన చక్కటి వేదిక బాల మేళ కార్యక్రమం అని అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు( కాంప్లెక్స్ హెచ్ఎం) ఆంగోతు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని విద్యార్థులతో బాలమేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విచ్చేసి బాలమేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులచే తయారు చేయబడిన పలు ప్రాజెక్టుల ప్రదర్శన వీక్షించి విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని 7 పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు బాలమేళా కార్యక్రమంలో పాల్గొని వారి ప్రాజెక్టులను ప్రదర్శన చేశారన్నారు. ఈ బాలమేళా కార్యక్రమం ద్వారా విద్యార్థుల ప్రతిభ గణితం భాషా సామర్థ్యాలపై ఏ మేరకు సాధించారో అంచనా వేయవచ్చు అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సంతు సేవాలాల్ మహారాజ్ ముగింపు జయంతి వేడుకను జయప్రదం చేయండి

## - వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు.






**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) -** బంజారాల ఆరాధ్య దైవం సంఘసంస్కర్త పోరాట ధీరుడు సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ముగింపు వేడుకను ఫిబ్రవరి 24 న ఇల్లందులోఅంగరంగ వైభవ ంగా జరుపుటకు రాజకీయాల కతీత ంగా కుల సంఘాలు అందరు బంజారా సంఘాలన్నీ కలిసి పెద్ద ఎత్తున ఇల్లెందుకు తరలి రావాలని జయప్రదం చేయాలని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ముగింపు వేడుకకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇల్లెందులో ఘనంగా జరుపుకోవడానికి ప్రజలు అన్ని కులాల వారు బంజారా బిడ్డలు అందరు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

# రెండు రాష్ట్రాలకబడ్డీ పోటీలలో విజయవంతం చేయండి.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలోఈనెల 26 27 28 న రెండు రాష్ట్ర స్థాయిల కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయటం తిరుగు తుందని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దూసరి నేతాజీ గౌడ్ అన్నారు. గత 44 సంవత్స రాలుగా నేరడ గ్రామంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణం లో క్రీడాకా రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడాకారులు క్రీడా అభిమానులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దూసరి నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ (స్వయంప్రతిపత్తి) గుర్తింపు

## -బై యు జీ సి/ జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారి ద్వారా....

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్/జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ద్వారా ప్రతిష్టాత్మకమైన అటానమస్(స్వయంప్రతిపత్తి) గుర్తింపు ఏ. వై:2025-26సంవత్సరం నుండి లభించినట్లు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు యు జి సి/జి ఎన్ టి యు హెచ్ అందించే ప్రతిష్టాత్మకమైన అటానమస్(స్వయంప్రతిపత్తి) గుర్తింపు లభించినట్లు తెలియజేయడం జరిగింది. తమ కళాశాల ఈ ఘనత సాధించిన సందర్భంగా అధ్యాపక బృందానికి, సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామర్థ్యత, ఆధునిక మౌలిక వసతులు, అనుభవం కలిగిన అధ్యాపకుల కృషి ద్వారా ఈ ఘనత సాధించుకోగలిగామని అన్నారు. అటానమస్ (స్వయంప్రతిపత్తి) ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కోర్సులను మార్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ గుర్తింపుతో తమకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మేకింగ్ ఇండియా నినాదంతో తమ కళాశాల ద్వారా సరికొత్త ఉత్పాదనలు తయారు చేసే స్థాయికి విద్యార్థినీ,విద్యార్థులను తయారు చేసేందుకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల తోడ్పాటును అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ




ఉపాధ్యాయులకు, విద్యార్థినీ,విద్యార్థులకు మరియు తల్లీదండ్రులకు కృతజ్ఞతలు/ అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతోపాటు పరిశ్రమలతో సంబంధాలను మరింతగా పెంపొందించుకోవడానికి అటానమస్ వల్ల సాధ్యపడుతుందన్నారు. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా విధానాన్ని పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని అటానమస్ సాధనతో తమపై మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. ప్రతిష్టాత్మకమైన అటానమస్ (స్వయంప్రతిపత్తి) గుర్తింపు ద్వారా సొంతంగా తమ పరీక్షలు నిర్వహణ చేసుకోవచ్చన్నారు. పాఠ్యాంశాలను తయారు చేసుకోవడంతో పాటు కోర్సులను మార్చుకొని వీలు కలుగుతుంది. విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధి సాధించడంతో పాటు పారిశ్రామికంగా శిక్షణ ఇచ్చేందుకు ఈ గుర్తింపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ట్రైనింగ్%డ%ప్లేస్ మెంట్ ఆఫీసర్ డియన్ వి కృష్ణారెడ్డి , అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో జిఎం కార్యాలయం ప్రారంభించాలి

## - డైరెక్టర్ ( పి . పి ) కి వినతి పత్రం ఇచ్చిన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ - సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ లలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మరియు పి.వి.ఎన్ ( సింగరేణి ) కాలనీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) గారికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లి నుండి సుమారు పన్నెండు మిలియన్ టన్నుల ( 12.4 ) బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి.ఎం కార్యాలయం ప్రారంభించాలి. జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3500 మంది ఉద్యోగుల కుటుంబాలు మరియు భూనిర్వాసితుల కుటుంబాల ఆరోగ్యం విషయమై జే.వి.ఆర్ డిస్పెన్సరీని అన్ని వసతులతో ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి. ఉద్యోగులు నివసించే పి.వి.ఎన్ కాలనీ ప్రారంభించి సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్ , సూపర్ బజార్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి.కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీ కి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన స్మశాన వాటిక కు ప్రహరీ గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలి. పి.వి.ఎన్ కాలనీ సత్తుపల్లి



పట్టణానికి శివారులో ఉండటం వలన భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.సత్తుపల్లి లో వై - జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై - జంక్షన్ నుండి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు వేపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించి తొందరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని డైరెక్టర్ ( పి అండ్ పి ) గారు హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి జి.ఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి. ఆర్ ఓ. సి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ - సి.హెచ.పి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐవి రెడ్డి నాయకులు కిషన్ రావు , రఫీ , రామచందర్ , చంద్రశేఖర్ , చంద్రగిరి మోహన్ , ఉపేందర్ , రామకృష్ణ , సతీష్ , మహేష్ గుండేటి రమేష్ , చార్లెస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన ఓబిసి నాయకులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి.సూర్యనారాయణ,కొణిజర్ల మండల ఓబీసీ అధ్యక్షులు ఆవుల.రామకృష్ణ ఆయనను బుధవారం మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు..జిల్లాలో వున్న ఓబీసీ ల పరిస్థితులను ఆయనకు వివరించినట్లు తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బీసీలంత హర్షం వ్యక్తం చేస్తున్నారని,జరగబోవు స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల అమలు చేయాలని మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు.అనంతరం శాలువాలతో సత్కరించారు.కలిసిన వారిలో శ్రీనివాస యాదవ్,కృష్ణ యాదవ్, మల్లయ్య,జడ.వేంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఎంపీ ఈటెల పరామర్శ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల బోనకల్ ఆర్వో బ్రిడ్జ్ పై కారు, బైక్ ను ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి ఖమ్మంలోని ఓ ప్రయివేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితుడు గుగులోతు వసంతరావును బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మంగళవారం పరామర్శించారు. బోనకల్ లో రోడ్డు ప్రమా దం జరిగిన తీరును వసంతరావు సోదరుడు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. వసంతరావు ఆరోగ్య పరిస్థి తిని గురించి సృజన్ అధినేత డా. ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పలు ఇబ్బందులతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మరి కొంతమంది రోగులను పరామర్శించారు. కొంత మంది వాహనదారులు డ్రైవింగ్ లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఒక్కరూ రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి సుభాష్ రెడ్డి శనంపూడి సైది రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి శ్రీనివాసరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు డా.శీలం పాపారావు, సెలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, చావా కిరణ్, చంద్రశేఖర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎ ఐ సి హెచ్ ఆర్ కల్లూరు మండల అధ్యక్షులుగా ఎస్ నాగేశ్వరరావు నియామకం

## - ఐడి కార్డును నియామక పత్రాన్ని అందజేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 18 :**



మండల అఖిలభారత మానవ హక్కుల పరిషత్ అధ్యక్షునిగా సాతునూరు నాగేశ్వరావు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా మానవ హక్కుల పరిషత్ అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు వారికి నియామక పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా కాటుకూరి రత్న తారక రాజన్న వినుకొండ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ కల్లూరు మండలం లో ఉన్న మానవ హక్కుల పట్ల అవగాహన సదస్సులు అవగాహన కార్యక్రమాలు చైతన్య సదస్సులు నిర్వహించి మానవ హక్కులకు సంబంధించిన పరిరక్షణ విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వినుకొండ శ్రీనివాసరావు తెలిపారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో అన్ని మండలాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కల్లూరు మండల కమిటీ అధ్యక్షులు నాగేశ్వరావు మాట్లాడుతూ అధ్యక్ష పదవి కి న్యాయం చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కటుకూరి రత్న తారక రాజన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ 50 వేల సామాగ్రి వితరణ




**వైరా టౌన్(సూర్య న్యూస్):–** కొత్తగూడెంకు చెందిన సింగరేణి కాలరీస్ పద్మావతి ఫైవ్ ఇంక్లైన్ ఖని ఏజెంట్ రవీందర్,మేనేజర్ శ్యాం ప్రసాద్, సీనియర్ వెల్ఫేర్ ఆఫీసర్ హరీష్ ,వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ ల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండలంలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా మంగళవారం సుమారు రూ.50 వేల విలువైన వస్తు సామాగ్రిని వితరణ చేశారు.ఈ సందర్భంగా పీవీకే ఫైవ్ ఇంక్లైన్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ మాట్లాడుతూ మా పీవీకే ఫైవ్ ఇంక్లైన్ లో సుమారు 1000 మంది సభ్యులు ఉన్నారని,ప్రతి ఒక్కరూ చెమటోడ్చి,భూగర్భ ఖనిలో పనిచేస్తూ మాకొచ్చే జీతం నుండి కొంత డబ్బు సేకరించి ప్రతి ఐదు నెలలకు ఒకసారి అనేక ప్రభుత్వ పాఠశాలలకు, చిన్నపిల్లలకు,బీద స్థితిలో ఉన్నవారికి పీవీకే ఫైవ్ ఇంక్లైన్ ఉద్యోగస్తుల ద్వారా సహాయం చేస్తున్నామని అందులో భాగంగా మీ పాఠశాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని,ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదువుకుని కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానియేల్,ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ హుమాయూన్,,ఐ ఎన్టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ సాంబమూర్తి, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజయ్య,హెచ్ఎంఎస్ బ్రాంచ్ సెక్రటరీ హసీఫ్,కమిటీ సభ్యులు భూక్య రమేష్,కుర్రా రమేష్,దేవ్ సింగ్,కుమార కృష్ణ,చిట్టిబాబు,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ‘పది’ విద్యార్థులకు అల్పాహారం





**వైరా టౌన్(సూర్య న్యూస్):–** మండల పరిధిలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు మంగళ వారం పాఠశాల పూర్వ విద్యార్థులు మోదుగు వినోద్ కుమార్, కాకాని శ్రీవాణి లు అల్పాహారం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహి స్తున్నారు.వారికి రాష్ట్ర ప్రభుత్వం అల్పాహారం అందించటం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అయితే తాము కూడా ఇదే పాఠశాలలో అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు,ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అందించిన స్ఫూర్తితో తాము విద్యనభ్యసించామని, చదువుకునే విద్యార్థులు ఉంటే తమకెంతో ఇష్టమని విద్యార్థులకు ప్రభుత్వం అందించే అల్పాహారంతో పాటు,తాము ఒకరోజు అందిం చాలని నిర్ణయం తీసుకున్నామని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వినికిడి పరికరం అందజేత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బుద్ధారం ప్రాథమిక పాఠశాలలోని బోయిన నందిత అనే విద్యార్థిని వినికిడి లోపం ఉంది.గుర్తించిన విద్యాశాఖాధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు సదరు విద్యార్థిని వినికిడి పరికరం ను సమగ్ర శిక్ష మంజూరు చేయించారు. ఈ పరికరం ను మంగళవారం విద్యార్థికి మండల విద్యాశాఖాధికారి చలపతిరావు చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు షరీఫ్, భాగ్యలక్ష్మి,జైపాల్, మంగమ్మ,చారీ, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసానికి స్వాగతం

### –ఉపవాసం ఉండి పెదలకు దాన ధర్మాలు చేసే సాంప్రదాయం నాకు చాలా ఇష్టం – ఎమ్మెల్యే మట్ట.






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

పవిత్ర రంజాన్ రాక సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సత్తుపల్లి ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో "ఇస్తేఖ్ బాల్– ఏ –రంజాన్," "రంజాన్ మాసానికి స్వాగతం " అన్న అంశంపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగ మయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం సత్తుపల్లి అధ్యక్షురాలు దౌల తున్నిస బేగం మాట్లాడుతూ మంచిని మానవత్వాన్ని పెంచి, సమాజం లో శాంతి సామరస్యాని పెంచే రంజాన్ మాసానికి స్వాగతం మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, పుట్టిన ప్రతి జీవికి మరణం తథ్యం అని, ఈ చావు పుట్టుకల నడుమ జీవిత మర్మాన్ని వివరించి సరిఅయిన ఋజుమార్గం చూపే ఖుర్ ఆన్ అవతరణ రంజాన్ మాసం లో జరిగింది అని అన్నారు.వారితోపాటుగా షేక్ అబ్దుల్ బాసిత్ కొత్తగూడెం వారు మాట్లాడుతూ , సకల చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, ఖుర్ ఆన్ చూపిన మార్గంలో నడిచి మరణానంతరం శాశ్వత స్వర్గం పొందేం దుకు ఉపవాసాలు ప్రతి ఒక్క ముస్లింకి తప్పని సరి చేయబడ్డాయి అని అన్నారు. ఉపవాసం ఉండటం ద్వారా ఆకలి విలువ ఏమిటో ఆచరణతో తెలుసుకుని పేదవారిని ఆదుకునే గుణం అలవడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ముస్లింలను కొంతమంది ఉగ్రవా దుల్లాగా చిత్రీకరింస్తునారు అది వారికి సబబు కాదనిముస్లిం అంటేనే శాంతిని నెలకొల్పే వారు అని అన్నారు .రంజాన్ మాసంలో ఉపవాసం ఉండి పెదలకు దాన ధర్మాలు చేసే గొప్ప సాంప్రదాయం చూస్తే నా మనసుకు ఎంతో ఆనందంగా ఉంటుందని అని ముస్లిం మహిళలందరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో అస్మా అంజుమ్ సాహెబ్ జె ఐ హెచ్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు , ఫౌజియ బేగం ,రీనా ఇంకా మోతి సాహెబా, పర్వీన్ సాహెబా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలి ... షేక్ ఖాసిం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర పార్టీ ఆద్వర్యంలో హైదరాబాదులో ధర్నా చౌకు వద్ద జరిగే ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు,రైతులు,మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని రామ నరసయ్య నగర్,సాలె బంజర, గుబ్బగుర్తి గ్రామాల్లో పర్యటించి ధర్నాకు సంభందించిన పోస్టర్లను కార్యకర్తల నడుమ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి హామీలను విస్మరించారని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ బీజేపి పార్టీలు గెలవటమే లక్ష్యంగా ప్రజలు కోరుకొని వాగ్దానాలను చేసి. మూడు పార్టీలు ప్రజలను మోసం చేశాయని తమ అధికారం దాహం కోసం సాధ్యంగాని వాగ్దానం చేసిన గెలుపే లక్ష్యంగా పెట్టుకున్నాయని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి14 నెలలు గడుస్తున్న రైతు రుణమాఫీ. రైతు బంధు,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,భూమి లేని నిరుపేదలకు12వేలు, మహిళలకు 2500 వృద్ధులకు. వితంతువులకు. పింఛన్లు డబల్ చేస్తానని చెప్పి ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతాంగం పరిస్థితి అమ్మపోతే అడవి,కొనబోతే కొరివిలాగా తయారైందని ఆరుకాలం కష్టపడి మిర్చిని పండిస్తే పెట్టుబడును రెట్టింపు తో దిగుబడి సగానికి సగం తగ్గిందని,గిట్టుబాటు ధర తెచ్చిన అప్పులు తీరక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వ ఉపల్యమే కారణమని ఆరోపించారు.కార్యక్రమంలో ఆంగోత్ భాష బానోత్ కిషన్ బంటు లచ్చన్న పఠాన్ ఖాసింఖాన్ బి పవన్ ఎల్ రమేష్ బి సైదా , బి ప్రవీణు. తదితరులు పాల్గొన్నారు.

## టీ బి వ్యాధి పై అవగాహన అవగాహన

### – టీ బి నోడల్ పర్సన్ శ్రీకర్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 18 :**

చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వాచ్యానాయక్ తండా గ్రామ పంచాయతీలో టీబీ వ్యాధి పై అవగాహన నిర్వహించి టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కల్లె నమూనాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ నోడల్ పర్సన్ శ్రీకర్ మాట్లాడుతూ చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీని టీబి ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్వైజర్ వై.సురేష్, ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, వైద్య సిబ్బంది సహకారంతో పనిచేసున్నారని తెలియజేశారు అలాగే వాచ్యా న్నాయక్ తండా గ్రామ పంచాయతీని టీబీ ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని టీబీ రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి వివరించారు టీబీ వ్యాధి అంటరాని ఏదైనా క్లాత్ అడ్డం పెట్టుకోవడం వల్ల టీబీ వ్యాధి పక్కవారికి వ్యాపించదు అని తెలియజేశారు టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పూర్తి ఉచితంగా ప్రభుత్వ అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్ సదా, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## దివ్యాంగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వ్యాపార నైపుణ్య శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ టీ.వీ.చలమయ్య సూచించారు.ఆర్సీపీ అండ్ ఎస్.ఆర్.డీ.ఎస్. మరియు దివ్యాంగుల జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన శిక్షణ ను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దివ్యాంగులు ఆయా బ్యాకుల వద్ద రుణాలు పొంది స్వయం కృషి తో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడేందుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దివ్యాంగుల కు ఇచ్చే శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంభన సాధించాలని సూచించారు. కావునా దివ్యాంగులు ఈ అవకాశం ను వినియోగించు కోవాలని సూచించారు.ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు దోసపాటి శేఖర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు సంఘం తరుపున అవసరమైన వారికి వడ్డీ లేని రుణం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాంబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు మరియు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న పోలీసులు

## చిన్నారి వైద్యానికి సహాయం




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** ఖాకీల కరుకుదనం వెనుక కరుణతో నిండిన హృదయం ఉంటుందని నిరూపించారు చర్ల పోలీసులు. అనారోగ్యంతో బాధ పడుతున్న చిన్నారికి చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.చర్ల మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన బిళ్ళ ఆదిత్య,సంధ్యల కుమార్తె నివేదిక కు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి సోకడంతో ఆ చిన్నారికి వైద్య చికిత్సలు అందించడంలో తల్లిదండ్రులు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారం తెలుసుకున్న చర్ల సిఐ రాజువర్మ చిన్నారి నివేదిక వైద్య చికిత్స నిమిత్తం రూ 10వేలు ఎస్ఐలు నర్సిరెడ్డి,కేశవ్ లతో కలిసి చిన్నారి తల్లికి అందించారు.తమకు సహాయం చేసిన పోలీస్ అధికారులకు పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.సిఐ రాజు వర్మ నేతృత్వంలో గతంలో కూడా మండల పరిధిలోని పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సేవా కార్యక్రమాలు చేసారు.ఆపదలో అందుకుంటున్న పోలీసులు మండల ప్రజలు ప్రశంసలు పొందుతున్నారు.

# సిపిఐ గ్రామ శాఖ మహాసభలు విజయవంతం





**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)–** మండలపరిధిలోని ఎర్రబోరు, సత్యనారాయణపురం, రేగుల గూడెం ,మామిడిగూడెం, బసవతార కాలనీ గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభలను నిర్వహించడం జరిగింది. ఈ సభల్లో ఎర్రబోరు 13 మందితో, సత్యనారాయణపురం 9 మందితో, మామిడిగూడెం ఏడుగురితో,రేగుల గూడెం 15 మందితో,బసవతార కాలనీ 11 మందితో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఏఐటియుసి పాల్వంచ పట్టణ, మండల కార్యదర్శి ఇట్టి వెంకట్రావుసిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు కొంగర అప్పారావు ,వైయస్ గిరి, ఎల్లంకి శివరావు, వేములపల్లి శ్రీను, నిట్టా అమృత రావు,నారాయణ, ఆలెం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వం నమోదులో అశ్వారావుపేట ఐదో స్థానం

## కట్రంకు జ్ఞాపిక అందించిన నర్సింహులు

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల తెలుగుదేశం పార్టీ తెలంగాణలో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదులో అశ్వారావుపేట నియోజక వర్గం ఐదో స్థానంలో నిలిచింది.ఈ సభ్యత్వం అందజేత హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కన్ని నర్సింహులు నియోజక వర్గం ఇంచార్జి కట్రం స్వామి దొరకు ప్రశంసా పూర్వక జ్ఞాపికను అందించారు.గత రెండు నెలలుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ స్థానిక నిర్వహించిన సభ్యత్వం నమోదు చేసారు.పూర్తి అయిన మెంబర్షిప్‌ను పార్టీ రాష్ట్ర కమిటీ కి అందజేసారు.తెలంగాణ లోనే అశ్వారావుపేట ఐదో స్థానంలో మెంబర్షిప్ నమోదు చేసుకుంది.ఈ సందర్భంగా కట్రం స్వామి దొర సభ్యత్వం నమోదుకు సహకరించిన ఐదు మండల అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో దమ్మపేట టీడీపీ మండల అధ్యక్షులు యం డి వాలిపాషా, పాల్గొన్నారు.



# ఈనెల 25వ తేదీన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 25వ తేదీన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను చంద్రుగొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. మంగళవారం పోకలగూడెం గ్రామంలో గిరిజన (బంజారా) ముఖ్య నాయకులు సమావేశం అయ్యారు ఈ సందర్భంగా జయంతి వేడుకలకు సంబంధించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మత పెద్దలతో పాటు కుల పెద్దలు, వివిధ రాజకీయ నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొననున్నారని తెలిపారు. కావున ఈ జయంతి వేడుకలకు మండలంలో ఉన్న బంజారా సోదరి సోదరీమణులందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా గుగులోత్ శ్రీనివాస్ నాయక్, మూడు బాలాజీ నాయక్, మూడు రవిచందర్ చౌహాన్, గుగులోతు మోహన్ నాయక్, భూక్యా కుమార్ నాయక్, భూక్యా రామదాస్ నాయక్, గుగులోతు రాజేష్ నాయక్, ధరావత్ సీతారాములు నాయక్, బోడ రవి నాయక్‌లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బంజారా జాతి నాయకులు, గిరిజన సంఘాల నాయకులు, పాల్గొన్నారు.



# జెన్కో ఉద్యోగ అండ్ ఆర్టిజన్ సమస్యలపై 1104 వినతి పత్రం అందజేత



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** జెన్కో లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిఈఈ 1104 యూనియన్ జెన్కో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు "కే.కోటేశ్వరరావు, వి.దుర్గా అశోక్‌లు మంగళవారం, హైదరాబాద్ లో విద్యుత్ సౌధా సీఎండి ఛాంబర్ లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ ప్రతులను డైరెక్టర్ (హెచ్ఆర్) అజయ్, డైరెక్టర్ (థర్మల్)లక్ష్మయ్య, డైరెక్టర్ (హైడల్ – ప్రాజెక్ట్) సచ్చిదానందంలకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా 19 సమస్యలతో కూడిన వినతి పత్రం పై డైరెక్టర్ హెచ్ఆర్ తో పాయింట్ టు పాయింట్ సుదీర్ఘంగా చర్చించారు. ఆర్టిజన్ ఉద్యోగ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని ప్రమోషన్ (అప్ గ్రేడ్) విషయాలలో త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ ఫోర్ మెన్ పోస్టుల సాంక్షన్ ప్రభుత్వం ఇవ్వవలసి ఉందని ప్రభుత్వానికి మరొక పర్యాయం నివేదిక పంపుతామని తెలిపారు. కారుణ్య నియామకాలలో డిప్లమో, బీటెక్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు సబ్ జూనియర్ పోస్టులు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. వైటీపిఎస్ ఉద్యోగుల నెలవారి మెడిసిన్స్ కొనుగోలుకి ప్రస్తుతం లక్ష రూపాయలు ఇస్తున్నారని దానిని రూ 3 లక్షలకు పెంచాలని కోరగా.. చీఫ్ ఇంజనీర్ తో చర్చించి న్యాయం చేస్తామని తెలిపారు. కేటీపిపిలో జి టైప్ క్వార్టర్ల అలాట్మెంట్ హెచ్ ఆర్ ఏ విషయాన్ని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. వైటీపిఎస్ దామరచర్ల ఉద్యోగుల బస్సు సౌకర్యాన్ని చీఫ్ ఇంజనీర్ తో చర్చించి ఓ అండ్ ఎం ఉద్యోగులకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేటిపిఎస్, కేటిపిపిలో నిరుపయోగంగా ఉన్న క్రింది స్థాయి ఉద్యోగుల క్వార్టర్లను ఆర్టిజన్ వర్గానికి అందజేయాలని కోరగా..ఈ విషయంలో తక్షణం ఆలోచన చేస్తామని తెలిపారు. కేటిపిఎస్ 5, 6 దశ, కేటిపిపి తదితర థర్మల్, ఎంహెచ్ఎస్ పోచంపాడు తదితర ప్రాంతాలలో శాంక్షన్ పోస్ట విషయంలో ప్రభుత్వం నుండి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఫైల్ మూవ్ చేస్తామని తెలిపారు. కేటిపిఎస్, కేటిపిపి తదితర ప్రాంతాల్లో ఆర్టిజన్ కార్మిక వర్గానికి హాస్పిటల్స్‌లో ఔట్ పేషెంట్ ట్రీట్మెంట్‌కి అవకాశం కల్పించాలని డిమాండ్ కి సానుకూలంగా స్పందించి త్వరలో ఈ విషయమే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కేటిపిఎస్ 5,6 దశలనందు షంటర్స్ పై పడుతున్నదనపు భారం దృష్ట్యా ప్రత్యేక స్క్రీన్ లైన్ ద్వారా పదోన్నతులు ఏర్పాటు చేయాలని (గతంలో కేటిపిఎస్ ఓ,ఎం నందు చేసిన మాధురి) కోరగా.. దీనిపై రిపోర్టు తెప్పించుకుని న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రిమోట్ ఏరియా అయిన నిజాంసాగర్ నందు ఉద్యోగులకు అలాట్ చేసిన క్వార్టర్ల అలాట్మెంట్ ను తక్షణం రద్దుచేసి ఆ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ విడుదల చేయాలని కోరగా.. మరొక పర్యాయం ఫైల్ మూవ్ చేస్తామని కచ్చితంగా ఆ ఉద్యోగులకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెన్కో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే.కోటేశ్వరరావు, వి.దుర్గా అశోక్,కాంట్రాక్ట్ కార్మికులు రమేష్, ఉపేందర్ లు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న జెసిబి,ట్రాక్టర్ సీజ్

## జెసిబి,ట్రాక్టర్ యజమానులు,మరో ముగ్గురిపై పై కేసు నమోదు

## అక్రమ ఇసుక,మట్టి తోలకాలపై కఠినంగా వ్యవహరిస్తామన్న ఎస్సై రవి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని కరివారిగూడెం పెద్దవాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న జెసిబి ట్రాక్టర్ ను జూలూరుపాడు పోలీసులు అదుపులోకి తీసుకొని సీజ్ చేసారు. జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి వివరాలను వెల్లడించారు. బుధవారం తెల్లవారు జామున సుమారు 5 గంటల ప్రాంతంలో కరివారి గూడెం గ్రామ శివారు పెద్ద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో జెసిబి, ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ భూక్య జస్వంత్,రాచబండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన జెసిబి డ్రైవర్ పద్దం హరి, బ్రోకర్ గా వ్యవహరిస్తు ఇసుక తోలకాలు చేస్తున్న కొమ్ముగూడెం గ్రామానికి చెందిన భూక్య సక్రం అనే ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసామని, సుజాతనగర్ గ్రామానికి చెందిన జెసిబి యజమాని తవుడోజు రమేష్, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ భూక్య కిషన్ లపై కేసు నమోదు చేసామని ఎస్సై రవి పేర్కొన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి తోలకాలు జరిపే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జూలూరుపాడు ఎస్సై బాదవత్ రవి తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

## మృతుడు ఇస్రం శేఖర్ బాబుగా గుర్తింపు

**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)–** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన జూలూరుపాడులో జరిగింది. మృతుని వద్ద ఉన్న ఆధారాలు గుర్తించిన అనంతరం జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఇస్రం శేఖర్ బాబు (30)ఖమ్మంలో ఉన్న తన తమ్ముడు కుమారస్వామి వద్దకు ఖమ్మం వెళుతున్న క్రమంలో జూలూరుపాడు పత్తి మార్కెట్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మరణించాడని తెలిపారు. మృతదేహాన్ని జూలూరుపాడు పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. శేఖర్ బాబు తల్లి రాంబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో నేడు జరుగబోయే నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య

### సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** వామపక్షాల ఆధ్వర్యంలో నేడు జరగబోయే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బట్టు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను ప్రవేశపెట్టాలని అలాగే కార్పొరేట్ పన్ను పెంచాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులపై కనీస మద్దతు ధర కల్పించాలని అన్నారు. భీమా రంగంలో ఎస్బిఐ 100% ఉపసంహరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం నిలిపివేయాలని అలాగే ఉపాధి హామీ పథకం 50 శాతం కేటాయింపులు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య విద్యా రంగాలలో మూడు శాతం జిడిపి లు పెంచాలని అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థను ఉలవృతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ రంగాలకు మహిళా శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలన్నారు. స్కీం వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం పెంచాలని, రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలని అలాగే పెట్రోలియం ఉత్పత్తులపై సర్ చార్జీలు సెస్సులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నేడు జరగబోయే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుకుల్లు సంఘం జిల్లా నాయకులు వద్దా పగడయ్య సారంగపాణి బత్తిని సత్యం మెస్సు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

### జాతర సందర్భంగా క్రీడలు నిర్వహణ



**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దూరు కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు, సత్యనారాయణ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. తదనంతరం ఈ క్రీడలను సమర్థవంతంగా నిర్వహించుటకు పీఈటీలకు, పిడిలకు కొమరం వారి నిర్వహణ కమిటీ మెంబర్ ద్వారా మాజీ జడ్పిటిసి కొమరం హనుమంతరావు, మంగపేట మాజీ ఎంపీపీ కొమరం రామ్మూర్తి, కొమరం రాంబాబు చేతుల మీదుగా కొమరం వారి ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క స్పోర్ట్స్ డ్రస్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, చంద్రం, నరసయ్య, కొమరం బుచ్చయ్య, కొమరం వెంకటేశ్వర్లు, కొమరం సతీష్, పిడీలు వెంకటనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేదగిరి శ్రీనివాసరావు 5వ వర్ధంతి

### వేదగిరి ఆశయాల సాధనకు కృషి చేద్దాం

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** ఆదర్శ నాయకుడు అమరజీవి వేదగిరి శ్రీనివాసరావు ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య లు పిలుపునిచ్చారు, మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచికంటిభవన్ లో వేదగిరి శ్రీనివాసరావు 5వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు గా పని చేశారన్నారు. అనేక కూలి పోరాటాలకు, భూమి పోరాటాలకు నాయకత్వం వహించిన ఆదర్శ నాయకుడని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల సమస్యల పై జరిగిన అనేక పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలిపారు. భవిష్యత్తులో వేదగిరి స్ఫూర్తితో భూమి పోరాటాలు, కూలి పోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు ఉద్ధృతం చేస్తామని అదే ఆయనకిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరిక్రిష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట బాలకృష్ణ, జబ్బ సంధ్య,నసూర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నఖిలి సాదువులు వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త



**కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్) –** మహా కుంభమేళా జరుగుతున్న వేళ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యక్తులు మేము సాధువులం అంటూ గూడెంలోకి వచ్చి మాయలు చేస్తున్నారు. మూఢ నమ్మకాలు, అమాయక భక్తులను బురిడీ కొట్టించి ఒంటిమీద ఉన్న వస్తువులను టార్గెట్ చేస్తున్నారు. మీ ఒంటి మీద ఉన్న ఆభరణానికి శని వుంది అంటూ నమ్మబలకి వీటి విరుగుడు నా వద్ద ఉందంటూ సంచిలోని రుద్రాక్షను తీసి మీ ఒంటి మీద ఉన్న ఆభరణాలను తీయమని వాటిని నీటితో తడిపి శని ఇంకా వుంది ఈ రుద్రక్షను మీరు ధరించండి మీ వస్తువు నేను తీస్కొని వెళ్తాను అంటూ గారిడి చేస్తూ ప్రజలకు మస్కా కోతున్నారు. వీరు విచిత్ర వేశాధారణ కలిగి, మద్యం మతుల్లో ఉంటున్నారనని పలువురు చర్చించుకుంటున్నారు. అనుమానస్పద వ్యక్తులను పోలీస్ శాఖ వారు తక్షణమే వారి వివరాలను తీసుకోవాలంటూ వారి మోసలకు అమాయక ప్రజలు బలికకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ హైస్కూల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి–ఎస్ఎఫ్ఐ



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ హైస్కూల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో అభిమన్యు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలు కేవలం రోజుకి రూ 8లు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈ ఎనిమిది రూపాయలతో విద్యార్థులకు ఏమాత్రం నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. కావున ప్రభుత్వం శారీరకంగా ఎదిగేటువంటి దశలో ఉన్నటువంటి విద్యార్థులకు సరైన పౌష్టికమైన విలువలు కలిగినటువంటి ఆహారం అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైనటువంటి తాగునీరు అందే విధంగా విద్యార్థులు చూడాలన్నారు. ప్రభుత్వమే పాఠశాలకు విద్యార్థులకు సరిపడినటువంటి మైదాన ప్రాంతం కూడా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్టడీ అవర్స్ సందర్భంగా స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, అఖిల్, సాయి జిల్లా కమిటీ సభ్యులు వంక అఖిల్, పి.పవన్, ఉదయ్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్‌ను వెంటనే అప్డేట్ చేయాలి

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసుబుక్కులను ఇవ్వాలని,సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని,సీఎం పీఎఫ్‌లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సిఎంపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మంగళవారం కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజియన్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రీజినల్ కమిషనర్ ఎం కనకమ్మ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ కిష్టాఫర్ లు ఈ ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎం పిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎం పీఎఫ్ సంస్థ, సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాల నుండి సీఎం పిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ డబ్బులను ఖాతాబుక్కులలో అప్డేట్ చేసి వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం పీఎఫ్ లో పర్మినెంట్ కార్మికుల మాదిరిగా లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు. దిగిపోయిన కాంట్రాక్ట్ కార్మికులకు పెన్షన్ జాప్యం కాకుండా వచ్చేటట్లుగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్,సురేష్, సంజీవరావు, రమణ, వినోద్, ఏసు, వెంకటలక్ష్మి, వాసవి, శ్రీను, నిర్మల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జే.వి.ఆర్ సిహెచ్‌పిని తనిఖీ చేసిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు మంగళవారం కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ సిహెచ్‌పిని తనిఖీ చేశారు. డైరెక్టర్ (ప్రాజెక్ట్ , ప్లానింగ్) జే.వి.ఆర్ సిహెచ్‌పి తనిఖీ చేసి, సిహెచ్‌పిలో ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద బొగ్గు అన్లోడింగ్ చేయనప్పుడు వచ్చు సమస్యలను గూర్చి క్లుప్తంగా సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రైమరీ కోల్ క్రచర్ ఏరియాను తనిఖీ చేసి, జె.వి.ఆర్ సిహెచ్‌పి లోని డిశ్చార్జ్ పాయింట్లను తనిఖీ చేసి అక్కడనుండి వచ్చును దుమ్ము ధూళినీ ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇన్స్పెక్షన్ అయిన తర్వాత సంబంధిత అధికారులతో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో మీటింగ్ కండక్ట్ చేసి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు, జి ఎం (సివిల్) టి.సూర్యనారాయణ, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జేవిఆర్ఓసి ఎన్విఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎం.వి. నరసింహారావు, జెవిఆర్ సి. హెచ్.పి ఇంచార్జ్ కే.సోమశేఖర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)–** ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఐఎన్టియుసి, అధినాయకత్వం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని నాయకులతో కలిసి హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి అనాథ వృద్ధుల ఆశ్రమంలో వారి పుట్టినరోజు వేడుకలు అనాథ వికలాంగుల వృద్ధులతో కలిసి పండ్లు ,దుస్తులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఇంట్యూక్) అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి 96 వ పుట్టినరోజు సందర్భంగా అయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన దార్శనికత,ఆలోచనా విధానాలు ఇప్పటికీ యూనియన్ల వైపు ఉన్నాయని ,ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఆయన 75 సంవత్సరాలకు పైగా చేసిన కెరీర్‌ను వక్తలు గుర్తుచేసుకున్నా రు. ఎమ్మెల్యేగా,కార్మిక శాఖమంత్రిగా, పార్లమెంటు రాజ్యసభ సభ్యుడిగా, పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలలో మెంబర్‌గా , ఐఐసిసి ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆయన చేసిన సేవలు అందరి సంక్షేమం కోసం పట్టుదల, కరుణ, అచంచలమైన అంకితభావం ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందన్నారు. వారికి అభినందనలు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుడిగ రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె గౌస్ బ్రాంచ్ సెక్రెటరీ సైమన్, క్రాంతి కుమార్, విప్లవ కుమార్, జిదుల రాజేశ్వరరావు, పోశం శ్రీనివాస్ ,కొమరయ్య, ఎన్ రామారావు ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, సిహెచ్.సాగర్, పి. నాగేశ్వరరావు, నాయకులు సీతారామరాజు, కోటేశ్వరరావు,భరత్, నాగ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల కుమార్, దుర్గ ప్రసాద్,కట్ట నరసింహారావు, జాడి ప్రసాద్, విజయ్ కుమార్, రామారావు, డేవిడ్ రాజ్, దినేష్, కవిరాజ్, నరసింహారాజు, రామవరం రెడ్డి, రెహమాన్, శ్యామ్ ,సదానందం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హామీలు ఇచ్చి మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రజా సమస్యల పరిష్కారంపై ఈనెల 20న చలో హైదరాబాద్




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కార్మికుల సంక్షేమమే తమ ధ్యేయం అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం మరచిపోయిందని కనీసం వారి సమస్యలు వారి వెతలు పట్టించుకునే పరిస్థితులు లేదని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె సీతారామయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావులు పిలుపునిచ్చారు.ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కొత్తగూడెంలోని రైటర్ బస్తి నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు.అనంతరం వారు ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు చేయలేదని వారు అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేస్తామని కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచుతామని ఆరోగ్య భీమా,పిఎఫ్ లు,ఇందిరమ్మ,ఇండ్లు ఇంటి స్థలాలు ఇలాంటి అనేక హామీలు ఇచ్చి కార్మికులను నట్టేట ముంచారని ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని వారు అన్నారు.సింగరేణి కే తలమానికమైన కొత్తగూడెంలో భూగర్భ గను లే కరువయ్యే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు.ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, పెండింగ్లో ఉన్న సీపిం పీఎఫ్ లెక్కలు తేల్చాలని వారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం,ఆరు గ్యారంటీల అమల కోసం కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు అలీముద్దీన్, మల్లికార్జున్, కరుణ, నాగలక్ష్మి, సంధ్య, పద్మ, పుష్ప, కృష్ణ, నరసింహ, ప్రభాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

## క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం

## ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్







**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ %-% 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) ,ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్యజి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# నుమాయిష్ లో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

## సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్ స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ను ఏర్పాటు చేయగా ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి స్టాల్‌కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతి ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు కూడా సంస్థ తరపున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 45 రోజుల పాటు సాగిన నుమాయిష్ లో సింగరేణిని లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్‌లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు జరిగే అధికారిక సేవాలాల్ జయంతి వేడుకను జయప్రదం చేయండి



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని హరిత హోటల్ ప్రాంగణంలో బుధవారం జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.ఈ వేడుకల్లో బంజార జాతి బిడ్డలుమాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు గిరిజన సంఘ గిరిజన నాయకులు ప్రజా సంఘాల ఉద్యమకారులు ఉద్యోగులు విద్యార్థులు మేధావులు సంత్ శ్రీ సాధువులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం ఆ మహనీయుడి 286వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా కొత్తగూడెంఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,జిల్లా ఉన్నతాధికారులు, గిరిజన సంఘాల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూక్యా శ్రీనివాస్. భూక్యా రాంబాబు. రమేష్ రాథోడ్. బానోత్ మోహన్, రమేష్ నాయక్ జర్పుల ఉపేందర్, బానోత్ సక్రు. శివ. గుగులోత్ బద్రు. మాలోత్ రామనాథం,ఉపేందర్. బట్టు ఉషన్, అంగోత్ నరేష్, దుర్గాప్రసాద్, బానోత్ పరశురాం, బానోత్ భరత్, భూక్యా వంశీకృష్ణ, భుక్య లక్పతి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 19 ఫిబ్రవరి 2025

# నూతన గృహంలో ప్రత్యేక ప్రార్థన కూడిక

**– ఇంటి వారిని అతని సోత్తంతటిని ఆశీర్వదించిన దేవుడు**

**–స్థానిక సంఘ కాపరి వడ్లముడి దేవిడ్ రాజు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





విస్సంపల్లి గ్రామంలో కాంచనపల్లి పద్మ బాబు లకు దేవుడు అనుగ్రహించిన నూతన గృహంలో కుమార్తెలు మహేశ్వరి – తనుశ్రీ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కూడికలో స్థానిక సంఘ కాపరి దైవజనులు వడ్లమూడి డేవిడ్ రాజ్ సంఘ సభ్యుల మధ్య ప్రార్థన పాటలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సంఘ కాపరి దైవ సందేశాన్ని అందిస్తూ... ఓబేదేదోము ఇంటివారిని తనకున్నంతటిని ఆశీర్వదించిన దేవుడు,ఈ కుటుంబాన్ని కుటుంబంలో ఉన్న వారిని ఆశీర్వదించి నడిపించాలని కోరారు. యెహోవా దక్షిణహస్తము సహస్ర కార్యములను చేయును అని వెల్లడించారు.నా దాగు చోటు నీవే దేవా,శ్రమలలో నుండి నీవు నన్ను రక్షించెదవని చెప్పారు. అనంతరం సంఘ సభ్యుల మధ్య యవ్వనస్తుడు ప్రశాంత్ కుమార్ జన్మదిన వేడుకను దైవజనుడు డేవిడ్ రాజు ప్రార్థన చేసి ఘనంగా నిర్వహించారు. బ్రతుకు దినములు అన్నియు ప్రశాంతుని దేవుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు.అనంతరం నూతన గృహంలో ఇంటి యజమానుడు ఏర్పాటు చేసిన ప్రేమ విందుని స్వీకరించారు.అనంతరం పాస్టర్ చివరి ప్రార్థన ఆశీర్వాదంతో ఈ కార్యక్రమాన్ని ముగించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇమ్మానియేల్ ప్రార్థన మందిరం సంఘ సభ్యులు బంధువులు,స్నేహితులు, రక్తసంబంధీకులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల కుల ఆరాధ్యదైవం శ్రీ లింగమంతుల స్వామి

**–లక్షలాదిగా తరలివచ్చి పెద్దగట్టు జాతరను విజయవంతం చేయాలి**

**–తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్**

**–యాదవులు లక్షలాదిగా కుటుంబ సమేతంగా తరలిరావాలి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

యాదవుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరను భక్తి శ్రద్ధలతో విజయవంతం చేసేందుకు యాదవులు కుటుంబ సమేతంగా లక్షలాదిగా తరలిరావాలని "తెలంగాణ యాదవ సంఘం" వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో సోమవారం రాత్రి జరిగిన యాదవుల అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని దురాజ్ పల్లిలో మరో కుంభ మేళాను తలపించేలా, తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతర తెలంగాణ యాదవ సంఘాల ఆధ్వర్యంలో యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరను విజయవంతం చేసేందుకు ఖమ్మం జిల్లాలోని యాదవులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతల ఉపేందర్ యాదవ్, జిల్లా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ లు పిలుపునిచ్చారు. యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరను యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రెండు సంవత్సరాల కొకసారి జరిగే ఈ జాతర ఫిబ్రవరి 16 నుండి 20వ తారీకు వరకు ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతుందన్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరకు సుమారు 20 లక్షల మంది పాల్గొంటారని, లక్షలాదిమంది యాదవులు మేకపోతుల బలిదానంతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాతరను అనాది నుండి యాదవులు వంశపారపర్యంగా క్రమం తప్పకుండా జరుపుకుంటామని తెలిపారు. పెద్దగట్టు జాతరలో శ్రీ లింగమంతుల స్వామి వారిని కొలుచుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయని యాదవుల ప్రధాన విశ్వాసం అన్నారు. ఎంతోమంది యాదవులు, ఇతర ప్రజలు అటువంటి అనుభూతి పొందారని వారు పేర్కొన్నారు. ఈ జాతరకు కుటుంబ సమేతంగా పిల్లలతో వస్తున్న యాదవులకు, ఇతర ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించి, భద్రత, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ఎటువంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించండి

**– ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతా : ఎమ్మెల్సీ అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ జన సమితి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గోపాల్ రెడ్డి పన్నాల కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ నెంబర్ 8 పై వేసి గెలిపించాలని కోరారు . తను ఉద్యమ సేవకుడు అని , ఆయన పని చేసిన ప్రతి పాఠశాలను అంకితభావంతో అభివృద్ధి చేసి , ఉత్తమ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఉండి , ఏపీటీఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చినప్పుడు వాటిని పరిష్కరించడం జరిగిందని , పదవి విరమణ పొందిన తర్వాత కూడా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు పౌరుడిగా సామాజిక సమస్యల పట్ల స్పందించి పనిచేస్తున్నానని కావున తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు , జిల్లా కన్వీనర్ వి.బాబు , ఖమ్మం జిల్లా టీజేఎస్ నాయకులు ఎస్.కె సర్దార్ , బెల్లంకొండ నాగేశ్వరరావు , జంగాపల్లి రవి , బట్టు రాజేందర్ నాయక్ , గుర్రాల నాగేంద్రరావు , ప్రసాద్ , నరసింహారావు , నల్గొండ జిల్లా టీజేఎస్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు , యాదవ్ కట్ల జగన్నాథం , ప్రవీణు తదితరులు పాల్గొన్నారు .

# నిరుపేదలకు సహాయం అందించడంలో నిజమైన సంతృప్తి

**–సీబీఎఫ్ ఛైర్మెన్ చంద్రశేఖర్**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





దీనస్థితిలో ఉన్న నిరుపేదలకు సహాయ మందించడంలో నిజమైన సంతృప్తి కలుగుతుందని చేగువేరా భూపతి ఫౌండేషన్ ఛైర్మెన్ గద్దల చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం మండల ంలోని మహ్మదపురం గ్రామానికి చెందిన.. యాతాకుల పెంటయ్య,యాతాకుల యలమ్మ అనే వృద్ధులు, వృద్ధప్రాయంలో వంటరీగా బాధపడుతుండంగా,అంగడి మంజుల అనే మహిళ ఇటీవల భర్త మరణించడంతో నలుగురు చిన్నపిల్లల్తో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది.మరో మహిళ బొల్లెపల్లి సరిత కిడ్నీ వ్యాధితో భాదపడుతుండంగా విషయం తెలుసుకున్న సీబీఎఫ్ చైర్మన్ చంద్రశేఖర్ బాధితుల నివాసాలను సందర్శించారు.వారికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .నిరుపేదలకు సేవ చేయాలని సంకల్పంతో చేగువేరా భూపతి ఫౌండేషన్ (సీబీఎఫ్) స్థాపించడం జరిగిందని తెలిపారు. ఇట్టి ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు సుమారు 658 కుటుంబాలకు అండగా నిలిచామని వివరించారు.దీనస్థితిలో ఉన్న నిరుపేదలు, వృద్ధాప్రాయ ంలో ఉన్న వృద్ధులతోపాటు, ఒంటరి మహిళలు ఎవరన్నా సరే వారిని ఆదుకుంటామనిసెల్: 9704965443 నెంబర్ ద్వారా తమ ఫౌండేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఘంటా భీమయ్య,సబ్బు రామారావు, కొండ సందీప్, గంగాధరి రాధిక,గోపోజు సుధాకర్,స్థానికులు పాల్గొన్నారు.

# రెవిన్యూ,వ్యవసాయ, ఆరోగ్య శాఖల సంయుక్త విచారణ

**–అప్పలనరసింహాపురంలో అధికారుల పంటల పరిశీలన**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని అప్పలనరసింహాపురం లో ఫ్యాక్టరీల వలన నష్టపోతున్నామని స్థానిక బాధిత రైతులు ఫిర్యాదు చేయగా...కలెక్టర్ స్పందించి విచారణ కు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామంలో కెమికల్,ఐరన్ ఓర్ ఫ్యాక్టరీ వలన పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పంటలు దెబ్బతింటున్నాయని బాధితులు ఆరోపించారు. వ్యవసాయ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా మంగళవారం క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు.ఫ్యాక్టరీ పరిధిలోని వివిధ రకాల పంటలను పరిశీలించారు. దుమ్ము,దూళితో కలిగిన పంటలను పరిశీలించారు. వైద్యశాఖ అధికారులు గ్రామంలో వ్యవసాయ బావుల వద్ద నీటిని సేకరించారు.నీటిలో కలుషితం అవుతున్నాయా లేదా అనే వాటిని తెలుచుకునేందుకు ల్యాబ్ కు పంపించారు.అనంతరం గ్రామంలో రైతులు గ్రామస్తులతో ప్రత్యేక సమావేశమును నిర్వహించారు.వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జై మాణిక్యరావు, మండల వ్యవసాయ అధికారి.ఎం. రాధా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి ధరపై 'కన్నెర్ర'

**-క్వింటాల్ రూ.25వేలకు కొనాలని డిమాండ్**
**-ఖమ్మం మార్కెట్‌లో సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం మహాధర్నా**
**-ధరల స్థిరీకరణ కోసం ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి**
**-పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దుకు డిమాండ్**
**- తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని, రాష్ట్ర నాయకులు నున్నా**




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
మిర్చి ధరలపై సీపీఐ(ఎం) కన్నెర్ర చేసింది. క్వింటాల్ మిర్చికి రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మహాధర్నా నిర్వహించింది. ఎర్రజెండాలు చేతపట్టి పెద్ద ఎత్తున రైతులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిలో భాగంగా తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ క్వింటాల్ మిర్చికి రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిర్చిని వ్యాపార పంటగా కాకుండా ఆహారపంటగా గుర్తించాలని, ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ల ద్వారా రూ.25వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 2023లో ఇదే మార్కెట్లో క్వింటా మిర్చి రూ.25,500 పలుకగా ఇప్పుడు కేవలం రూ.11 వేల నుంచి 13వేలకే కొనుగోలు చేస్తుండటంపై మండిపడ్డారు. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల ఎకరాల్లో మిర్చి సాగైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో సాగు చేశారని, రాష్ట్రంలో ఈ ఏడాది 447 మంది రైతులు చనిపోయారని, జిల్లాలో మిర్చి కారణంగా నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇంతమంది రైతులు చనిపోతున్నా మిర్చి ధరలపై రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టదని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు రాష్ట్రమంత్రులు ఉండి ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు.

**ధరల స్థిరీకరణకు ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి...**

వ్యాపార పంటగా చూస్తున్న మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలని పోతినేని డిమాండ్ చేశారు. కారం లేకుండా కూర తినే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. అటు గుంటూరు ఇటు వరంగల్ మిర్చి మార్కెట్లకు మధ్యలో ఉన్న అతి పెద్ద మార్కెట్ ఖమ్మంలో ధరల స్థిరీకరణ కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో వామపక్షాల భాగస్వామ్యంతో పనిచేసిన యూపీఏ ప్రభుత్వం మిర్చికి 10% కంటే ధర తగ్గినప్పుడు గిట్టుబాటు ధర కోసం చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అమెరికా పర్యటనలో రూ.500 కోట్ల డాలర్ల ఆయుధ హెలికాప్టర్ల కొనుగోళ్లపై ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ఒప్పందం చేసుకున్న మోడీ...అమెరికా, చైనా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే తేజా, ఆర్మూర్ రకం మిర్చి గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులు పురుగుమందులపై రూ.50వేల పెట్టుబడి పెడితే 18% జీఎస్టీ పేరుతో రూ.9వేలు పన్ను కట్టాల్సి వస్తోందని వివరించారు. పంట అమ్మకాలపైనా జీఎస్టీ వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. పంటలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎరువులపై 10-30% పన్నులు, డీజిల్, పెట్రోల్‌పై కమీషన్లు దండుకుంటున్న కేంద్రప్రభుత్వం మిర్చి పంట ధరను 60% తగ్గించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ దుర్మార్గంగా వ్యవహరించే ప్రభుత్వాలున్న తరుణంలో ఉద్యమించకపోతే రైతు సమస్యలు పరిష్కారం కావన్నారు. రైతులు పోరాటాలను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

**స్పందించకపోతే మంత్రుల క్యాంప్ కార్యాలయాల ముట్టడి : నున్నా నాగేశ్వరరావు**

ఈ సీజన్‌లో ఇప్పటికీ రెండుసార్లు మిర్చి ధరల పెంపుపై ఆందోళనలు చేశాం...మిర్చి రైతులు మరణిస్తున్నారు.. ఇప్పటికీ జిల్లాలో నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు.. ఇకనైనా స్పందించకపోతే మిర్చి రైతులతో మంత్రుల ఇళ్లు, క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. వివిధ రకాల తెగుళ్లకు రైతు ఒక్కసారి పురుగుమందు కొడితే ఎకరానికి రూ.2వేలకు పైగా ఖర్చు వస్తుందని, అలాంటిది సీజన్‌కు 20 సార్లకు పైగా పిచికారీ చేయాల్సి వస్తోందన్నారు. పురుగుమందులపై రూ.లక్ష పెట్టుబడికి జీఎస్టీ కేంద్రానికి రూ.18వేలు చెల్లిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేకులుగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు ఎంపీ రఘురాంరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. మిర్చి ధర రూ.15వేలకు తగ్గకుండా చూస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మిర్చి బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు కోరారు. సుగంధద్రవ్యాల బోర్డు నుంచి విడదీసి మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, జిటల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, నాయకులు భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావ్, రైతుసంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, కొక్కెర పుల్లయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, ఆయిల్‌పామ్ రైతుసంఘం నాయకులు మహేశ్వరరెడ్డి, రైతుసంఘం నాయకులు ఎస్.నవీన్‌రెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, ఊరడి సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను తదితరులు పాల్గన్నారు.

# CPM పార్టీలోకి యూత్ భారీ చేరికలు...

## కార్పొరేషన్ ఎన్నికలే టార్గెట్ - నున్నా, శ్రీకాంత్, విక్రమ్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా ప్రజ సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు చేసి రాబోయే నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని CPM పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రకటించారు. మంగళవారం ముస్తఫా నగర్ సెంటర్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీలో భారీ సంఖ్యలో చేరిన యూత్ సభ్యులకు మెడలో ఎర్ర జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఖమ్మం నగరంలో భూ ఆక్రమణలు, భూకబ్జాలు, అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు , సామాన్య పౌరులపై దాడులు లాంటివి సంఘటనలు జరిగినప్పుడు కేవలం cpm పార్టీ నాయకులే మాత్రమే వాటికీ వ్యతిరేకంగా పోరాటాలు చేసి అక్రమ కేసులు ఎదుర్కొన్నారు అని స్పష్టం చేశారు . గత ఖమ్మం మున్సిపల్ నాటి కాలంలో చిర్రవూరి లక్ష్మీనర్సయ్య మరియు సమీనా ఆఫ్రోజ్ మున్సిపల్ ఛైర్మన్ లుగా పనిచేసి నీతిగా, నిజాయితీగా పరిపాలన అందించారు అని తెలిపారు. ఖమ్మం నగరం అభివృద్ధి కోసం ఆనాడు కాలంలోనే cpm పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి చేశారు అని పేర్కొన్నారు. తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలపై భారాలు వేశారని విమర్శించారు. ఖమ్మం నగరంలో ప్రజా సమస్యలపై నికరంగా, నిజాయితీగా గత కొన్ని సంవత్సరాలుగా రోజు వారి ఆందోళన చేసి పలు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసిన పార్టీ cpm పార్టీ మాత్రమే చేసింది అని వారు స్పష్టం చేశారు . రానున్న కాలంలో కూడా నగరంలో సమస్యలు పరిష్కారం కావాలంటే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో cpm పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలుపించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు . నగరంలో జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ప్రజల కోసం, ప్రజలే మధ్యే వుంటూ పోరాటాలు చేసే అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరంలో అనేక ప్రజా సమస్యలు వున్నాయని వాటిని పరిష్కారం చేయడంలో అధికారులు విఫలం అయ్యారు అని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే వారికి మాత్రమే ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు MA జబ్బర్, SK మీరా సాహెబ్, షేక్ బషీర్, వన్ టౌన్ కార్యదర్శి SK నాగులు మీరా , నాయకులు హర్షా (చింటూ) , చింతల రమేష్, కూరపాటి శ్రీను , SK బేగం, భాగం అజిత, పి.రవి, SK సత్తార్, R నాగరాజు ,అంబటిపూడి సుధాకర్, వొమ్మినేని రాంబాబు, పి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రముఖ సంఘ సంస్కర్త దళితుల చైతన్యానికి విద్యాభివృద్ధికి కృషిచేసిన మాదరి భాగ్యరెడ్డి వర్మ 86వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు దళిత నేత వరద నరసింహారావు మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ కుల వివక్ష మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ హైదరాబాద్ నిజాం కాలంలో అనేక పాఠశాలలను హాస్టల్స్ ను నడిపి వేలాదిమంది పేదలకు విద్యను అందించిన ఘనత భాగ్యరెడ్డి వరమదని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు మోటపోతుల బాబురావు మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ మాల మహానాడు జిల్లా నాయకులు కరాటే వేణు పోతుల సుదర్శన్ ఎంబీసీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.